కర్మ చారి పాదాలు కడిగిన కార్పొరేటర్..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జాంబాగ్ డివిజన్ హిందీ నగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సఫాయి కర్మచారి పాదాలను శుభ్రం చేసి, శాలువాలు, పూలు, స్వీట్లు అందించి, టిఫిన్ బాక్స్‌లతో వారిని సన్మానించిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఈ కార్యక్రమంలో నాయకులు అమర్‌సింగ్, శ్రీనివాస్ యాదవ్, రఘు, రేణుక, కాజల్, రామకృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో ఆహారం పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యూకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, టీఎన్జీవోస్ హయ్యర్ ఎడ్యూకేషన్ హైదరాబాద్ జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ బి.వి. ఆశోకా రాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఎంజీనగర్ అంధుల ప్రభుత్వ వసతి గృహం పిల్లలకు రాజ్‌కుమార్ దంపతులు ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రంజాన్ సందర్భంగా సాయంత్రం రోజా సమయంలో ముస్లిం అంధులకు పుచ్చకాయలు అందించారు.



హైదరాబాద్ నలుదిక్కులా అభివృద్ధే లక్ష్యం

- విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం
- కేటీఆర్ అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌పై ఆరోపణలు : మంత్రి శ్రీధర్‌బాబు
- ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లల్లో రూ.42 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మంత్రి పర్యటనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట.. స్వల్ప ఉద్రిక్తత



నవతెలంగాణ-ఉప్పల్

హైదరాబాద్ నలుదిక్కులా అభివృద్దే లక్ష్యమని, మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు తెలిపారు. జీహెచ్ఎంసీలో నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి ఆపకుండా పనులు చేస్తున్నట్టుగా చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్, రామంతాపూర్ డివిజన్‌లలో రూ. 42 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పల్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉప్పల్‌తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేశామన్నారు. గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి, వాతావరణానికి తోడు అభివృద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గోదావరి, కృష్ణా జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తామన్నారు. టీడీఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అయితే టీడీఆర్ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కానీ కేటీఆర్ ఆయన సమయంలో చేసిన అవినీతి బయటపడుతుందనే ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిధుల కొరత వెంటాడుతున్నా గ్రేటర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైన సూచనలు, సహకారాన్ని తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మోతె శ్రీలత, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బండారు శ్రీవాణి, స్వర్ణరాజ్ శివమణి, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట..



మంత్రి పర్యటనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామంతపూర్‌లోని ఇందిరానగర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు హెూరాహెూరా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. దాంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడే ఉన్న పోలీసులు రంగంలోకి దిగి రెండు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం మంత్రి ఎమ్మెల్యే కార్పొరేటర్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఉప్పల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నారు. దాంతో గత కొంతకాలంగా నియోజక వర్గంలో ఇరు పార్టీల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది.

దేవీబాగులో ప్రమాదకర కరెంట్ పోల్‌ను తొలగించాలి

సీపీఐ(ఎం) బహదూర్ పుర జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

దేవీబాగులో ప్రమాదకర కరెంట్ పోల్ తొలగించాలని సీపీఐ(ఎం) బహదూర్ పుర జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం దేవీబాగు ప్రాంతంలో సీపీఐ(ఎం) జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో స్థానికంగా నెలకొన్న సమస్యలు ప్రజలు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవీబాగులో ప్రమాదకరంగా ఉన్న కరెంటు ఇనుప స్తంబాలు తుప్పు పట్టి, విరిగి పడిపోయే స్థితికి చేరాయన్నారు. ఇవి స్థానికుల ఇండ్లపై, దారిన పోయే వారిపై పడే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కరెంట్ వైర్లపై ఆధారపడి స్తంబాలు ఉన్నాయన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి, వాటిని తొలగించి ఆ స్థానంలో సిమెంట్ పోల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ బస్తీలు డబల్ బెడ్ రూమ్‌లకు అర్హులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎవరికీ ఇండ్లు రాలేదని వాపోయారన్నారు.. పింఛన్ల కోసం అనేక సార్లు ఎంఆర్‌ఓ ఆఫీసుకి తిరిగినప్పటికీ ఏదో ఒక వంకతో తిప్పుతున్నారు.. తప్ప పింఛన్ల రావడంలేదన్నారు. వృద్దులు, వికలాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టి సర్వేలు నిర్వహించి అర్హులకు పింఛన్లు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సర్వేలో జోన్ నాయకులు గులాబ్ నసీర్, ఆబిద్ అలీ, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో సమస్యలు పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బస్తీల్లో సమస్యలు పరిష్కరిసామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. కవాడీగూడ డివిజన్‌లోని ఆర్య సమాజ్ వీధిలో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బస్తీవాసుల సమస్యలను వివరించారు. రోడ్డు మరమత్తులు, డ్రయినేజీ సమస్యలు, వీధిలైట్ల సమస్యలు, వాటర్ లోప్రెషర్ గురించి ఆయనకు తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు సమస్యలు వెంటనే పరిష్కరించి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జయసింహ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, సానం చంద్రశేఖర్ గౌడ్, శ్రీహరి, ప్రవీణ్, రూప, మంజుల, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, వాటర్ వర్క్స్ డీజీఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, లైన్మెన్ కృష్ణ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు

భగత్ సింగ్, రాజ్ గురు, సుకదేవ్‌ల ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

భగత్ సింగ్, రాజ్ గురు, సుకదేవ్‌ల ఆశయాలను కొనసాగించాలని, దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ వర్ధంతి పోస్టర్‌లను సోమవారం విద్య నగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాన్ని నాటి యువత స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న నరేంద్ర మోడీ దొంగ దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఏం. రవికుమార్, బి. ఎస్ కృష్ణ, పీడీఎస్‌యు గ్రేట్ హైదరాబాద్ కార్యదర్శి ఎస్. రాకేష్, బి. దీక్ష, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని జనప్రియ అబోడ్స్ అపార్టుమెంట్‌లో డాక్టర్.శంకర్ పీపుల్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానిక ప్రజలకు సేవలందించడం ఎంతో అభినందనీయమన్నారు. వైద్య శిబిరంలో సేవలందించిన, నిర్వాహకులకు, హాస్పిటల్ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బొర్లకుంట దీపక్ కుమార్, సలహాదారులు డా.అర్జున్, డా. బీజీ. మన్మోహన్, డా.బాషా, డా.పల్లవి, ఎస్.తిరుమల్, పి.శృతి, భవ్యవతి, మౌనిక, సబిత ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంసీహెచ్ కిట్ డీఈఓల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న మదర్ చైల్డ్ హెల్త్ కిట్ (ఎంసీహెచ్ కిట్)లో డీఈఓ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఔట్ సోర్సింగ్ డీఈఓలు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కోఠిలోని డీఎంహెచ్ఎస్ క్యాంపస్‌లో వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా జీతాలు రాక తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇంటి అద్దె కట్టలేక, పిల్లల ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 150మందిని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమ పెండింగ్ వేతనాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినెల 5వ తేదీ లోపు తమ వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుత్ బకాయిదారులు వెంటనే విద్యుత్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ట్రూప్ బజార్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ బకాయిదారులు వెంటనే విద్యుత్ బిల్లులు చెల్లించాలని ట్రూప్ బజార్ సబ్ డివిజన్ ఏడీఈ జీ.శిరీష అన్నారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ.. వేసవి కాలంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందిస్తున్నామన్నారు. సుల్తాన్ బజార్, ట్రూప్ బజార్, పుత్లిబౌలి పరిధిలోని విద్యుత్ బకాయిదారులు వెంటనే బకాయిలు చెల్లించాలని విద్యుత్ వినియోగదారులను కోరారు. తమ విద్యుత్ బిల్లుల కోసం ఇంటికి వచ్చే విద్యుత్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ప్రజలు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్లిబౌలి ఏఈ ప్రణవీద్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-హయత్‌నగర్

ఎల్బీనగర్ బస్టాండ్ నుంచి సరస్వతి నగర్ మసీదు వరకు ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని రోడ్డు టను ఆక్రమించి ఉన్న చిరు వ్యాపారస్తులు, రోడ్డు ఆక్ర మణ దారులు, వాహనదారులు వెంటనే స్వచ్ఛందంగా వాటిని తొలగించి ఎల్బీనగర్ బస్టాండ్ బ్యూటిఫికేషన్ కు ప్రయాణికులు, వాహనదారులు, దుకాణదారులు సహకరించాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, లింగోజీ గూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డిలతో ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ వెనుక నుండి సరస్వతి నగర్ కాలనీ కమాన్ వరకు పలు శాఖల అధికారులతో త్వరలో జరిగే రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని, అదేవిధంగా ఎల్బీనగర్ బస్టాండు సుందరీకరణ, శాఖల అధికారులతో కలియ తిరిగి అక్కడ పరిస్థితిని సమీక్షించారు.

ప్రత్యేక అవసరాల పిల్లల కోసం

వసతి గృహం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి

- మానసిక పిల్లలు విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి
- ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహం సదనంలో మానసిక పిల్లల కోసం గృహం ఏర్పాటుకు చర్యలు
- క్రీడా మైదానం, వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించండి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని మానసిక పిల్లల కోసం వసతి గృహం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాచిగూడలోని ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహ, బాలికల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక అవసరాల ఉన్న మానసిక పిల్లల వసతి గృహం కోసం భవనాన్ని పరిశీలించారు. ప్రత్యేక గృహంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం క్రీడా మైదానంను పరిశీలించారు. అనంతరం కిచెన్ రూమ్, డైనింగ్ రూమ్, కళావేదిక, న్యూట్రిషన్ గార్డెన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించిన కేసుల్లో ఉన్నటువంటి పిల్లలు మనోధైర్యంతో ఉండేలా కౌన్సిలింగ్ ఇస్తూ అండగా ఉండాలన్నారు. బాలికల ప్రత్యేక గృహం, సదనం లో పిల్లల సంఖ్యను, ఆరోగ్య సంరక్షణకై చేపడుతున్న చర్యలను సిబ్బందిని అడిగి తెలుసుకొని వారికి అందుతున్న వసతులను తెలుసుకున్నారు. పాత భవనంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిసరాలు ఎప్పడకప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. న్యూట్రిషన్ గార్డెన్‌ను సందర్శించి మరింత అభివృద్ధి చేయాలని స్వచ్ఛమైన కూరగాయలు పండించాలని పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అలాగే పిల్లల క్రీడా కోర్ట్‌ను పరిశీలించి క్రీడాలలో పాల్గొనేలా చూడాలని సూచించారు. రాష్ట్రం మొత్తంలో హైదరాబాద్‌లో మాత్రమే బాలికల కోసం ప్రత్యేక గృహం, సదనం ఒక్కటే ఉన్నందున పిల్లల సంఖ్య ఎక్కువగా రావడంతో అదిశగా వసతులు కల్పించాలని అలాగే ఇక్కడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించాలని సూచించారు. పిల్లలు మనోధైర్యం కోల్పోకుండా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. సదనంలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలన్నారు. వసతి గృహంలో మగ్గం ద్వారా నేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్ ను కలెక్టర్ పరిశీలించి మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించాలని సూచించారు. ప్రత్యేక గృహం, సదనంలో పనిచేస్తున్న సిబ్బంది చాలా బాగా పని చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడి రాజేంద్రర్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమూల్య, తహసీల్దార్ సంధ్యారాణి, కౌన్సిలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆస్తి పన్నుపై 90శాతం వడ్డీ మాఫీ..

- బకాయిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్-14 పరిధిలో ఆస్తిపన్ను బకాయిల వసూళ్లే లక్ష్యంగా పని చేస్తున్నామని డీప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య ఏఎంసీఎం ఎస్.శైలజ అన్నారు. అబిడ్స్‌లోని కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. సర్కిల్-14 పరిధిలోని ఆస్తిబన్ను బకాయిలపై ఉండే వడ్డీని 90శాతం మాఫీచేస్తూ ఓటీఎస్ (వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్)ను బకాయిదారులు వినియోగించుకోవాలన్నారు. రూ. 100 కోట్లు వసూలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ అవకాశం మార్చి 31 వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. బకాయి దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

విజయశాంతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రముఖ సినీనటి కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయశాంతి ఎమ్మె ల్సీ ఎన్నికైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన లేబర్ బోర్డ్ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, నాయకులు బాలకృష్ణ గుప్తా

మహిళల శక్తి అపారమైనది

- డిప్యూటీ ఐవోఎస్ హరినారాయణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం డిప్యూటీ ఐవోఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఆర్‌పీలు కౌసల్య, సుజాత, దీపిక, ఎంఐఎస్ అపర్ణలను శాలువా, బహుమతులతో డిప్యూటీ ఐవోఎస్ హరి నారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎంతో ఓపిక ఉంటుందనీ, వారు మండల స్థాయిలో చేస్తున్న కృషిని కొనియాడుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో దారుల్‌షిఫా(బ్లైండ్) ఎల్ఎఫ్ఎల్ హెచ్ మండడి వెంకట్ రెడ్డి, ఎంఎస్‌వో ఖలీల్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్ రఫీక్ అహ్మద్, రవికాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుల దురహంకార హంతకులకు ఈ తీర్పు గుణపాఠం కావాలి

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రణయ్ హత్య కేసులో జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు పరువు హత్యలు చేస్తున్న కుల దురహంకార హంతక ముఠాలకు ఒక గుణపాఠం కావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసి న మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఈ కిరాతక హత్య కేసును విస్తృత స్థాయిలో విచారణ చేసి హంతకులకు శిక్షలు పడే విధంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సందర్భంగా అభినందించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బిహారీ సుపారీ గ్యాంగ్ స్టార్ కిరాయి హంతకుడు సుభాష్ శర్మ మిగతా దోషుల ందరికి జీవితఖైదీ శిక్షలు కోర్టు విధించడాన్ని యావత్ దళిత సమాజం స్వాగతి స్తుందన్నారు. ఇప్పటికైనా కులాంతర వివాహా లు చేసుకున్న దంపతుల పట్ల వారి తల్లిదండ్రు లు, బంధువులు కుల వివక్షతో చూడకుండా సామాజిక, కుటుంబ మానవతా బాధ్యతతో వ్యవహరించాలని చెప్పడానికి ఈ తీర్పు కను విప్పన్నారు. కోర్టు తీర్పు తర్వాత బాధితులపై బెది రింపులు వస్తున్న నేపథ్యంలో ప్రణయ్ తల్లిదండ్రుల కు ఆయన సోదరుడికి, కుటుంబ సభ్యులకు ప్రణ య్ భార్య అమృతకు, ఆమె కుమారుడికి తక్షణమే రక్షణ కల్పించాలని రాష్ట్ర డీజీపీ, సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణలో 2014 నుండి 25 వరకు మొత్తం 10 ఏండ్లలో దళితులపై జరిగిన దాడులు హత్యలు, హత్యకాండలపై విస్తృతంగా విచారణ చేసి నిందితులందరికీ సరైన శిక్షలు పడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోలి నరేష్, గ్రేటర్ హైద రాబాద్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బా రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, గ్రేటర్ మహిళా శాఖ అధ్య క్షురాలు బండారి లావణ్య, మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు సిహెచ్. రోజాలీల, రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.పద్మ, గ్రేటర్ అధ్యక్షు రాలు జి.హేమలత తదితరులున్నారు.

సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వీసీగా ప్రొ. వై.ఎల్.శ్రీనివాస్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మీ శ్రీనివాస్ ఎడవల్లి సమ్మక్క సరక్క ట్రైబల్ యూనివర్సిటీ తొలి వైస్ ఛాన్సలర్‌గా నియమితులైయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ శ్రేయ భరద్వాజ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అయిన అరోరా యూనివర్సిటీ ప్రొ వైస్ ఛాన్సలర్‌గా పని చేస్తున్నారు. గతంలో అయిన న్యాక్ సభ్యులుగా, ఓయూ ఆర్ట్స్ కళాశాల ఇంగ్లీషు విభాగం హెడ్, బోర్డు ఆఫ్ స్టడీస్ చెర్మెన్‌గా పని చేశారు. అంతకుముందు కోఠి ఉమేన్స్ కళాశాలలో ప్రొఫెసర్‌గా సేవాలు అందజేశారు. ఇటీవలే ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా ఎంపిక అయిన అయిన కొన్నాళ్ళు పనిచేసి రిజైన్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రొఫెసర్స్, ఉద్యోగులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలు రాజకీయంగా ఎదగాలి



- కొలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహిళలు రాజకీయాలపై అవగాహన పెంచుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు కేవలం ఓటు వేయడానికి మాత్రమే పరిమితం కాకుండ రాజకీయంగా చట్టసభలో ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రయివేట్, ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాల సాధనలో మహిళలు ముందుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు యాదమ్మ వారి మిత్ర బృందం, మహిళా సంఘాల నాయకురాలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు ప్రభుత్వం కృషి



- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

సమాజ శ్రేయస్సుతో పాటు సేవారంగాల్లో విశిష్ట సేవలు అందించే వారిని గుర్తించి వైభవంగా సత్కరించడం ప్రశంశనీయమని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్య, వైద్య, క్రీడా, వ్యాపార, స్త్రీశక్తి రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి జేఎంజీ గ్రూప్స్ ఆధ్వర్యంలో రైజింగ్ తెలంగాణా సీఎస్ఆర్ అవార్డ్‌లో భాగంగా స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డ్‌కు సంబంధించిన వాల్ పోస్టరును మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ మరింతమంది ఇన్‌స్పైర్ అవ్వడా నికి క్రీడాకారులను ఘనంగా సత్కరించాలనుకున్నామని, ఇప్పటికే నాలుగు పర్యా యాలు ఈ అవార్డ్స్ సేవారంగాల్లో విశిష్ట సేవలు చేసిన రియల్ హీరో లకు అందించామని, ఈ ఏడాది ఐదవవసారి అని జేఎంజీ గ్రూప్స్ సీఈఓ జగన్నాథం మాదిరెడ్డి తెలిపారు. విద్య, వైద్య, క్రీడా, వ్యాపార, స్త్రీశక్తి రంగాల్లో సేవలందిస్తున్న వారు తమ నామినేషన్లను అందించవచ్చుని, ఏప్రిల్ 20 వరకూ నామినేషన్లు స్వీకరిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎంజీ గ్రూప్స్ డైరెక్టర్ పవన్, సెవెన్ హెచ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి.వెంక టేష్, తెలంగాణా ఒలంపిక్ సంఘం మాజీ కార్యదర్శి కె. మహేశ్వర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ డివిజన్‌కు చెందిన నలుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం రహమత్ నగర్ కార్పొరేట్ కార్యాలయంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మమ్మల్ని విధుల్లోకి తీసుకోవాలి



- తొలగించిన ఆర్టీసీ కార్మికులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

చిన్న చిన్న తప్పిదాలకు గత ప్రభుత్వంలో తొలగించిన ఆర్టీసీ కార్మికులను తిరిగి విధులలోకి తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వన్నీ తొలగించబడిన ఆర్టీసీ కార్మికులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చిన్న చిన్న తప్పులకే తమను విధులనుండి తొలగించడం అన్యాయమని ఏండ్లు గడుస్తున్న తమను విధుల్లోకి తీసుకోకపోవడంతో కుటుంబం గడవడం దీన పరిస్థితిలో ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఐపీఎస్ అధికారిగా విధులు నిర్వహించిన సజ్జనార్ ఆ విధానాలనే ఇక్కడ అవలంబిస్తూ తమను విధుల్లోకి తీసుకోకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. చిన్న ఉద్యోగులమైన తమను విధులలో నుంచి తొలగించి సజ్జనర్ తమ కుటుంబాలను రోడ్డుపాలు చేశారని ఆరోపించారు. వెంటనే తమను తిరిగి విధులలోకి తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని తొలగించబడ్డ కార్మికుల పక్షాన రాజేందర్ అభ్యర్థించారు.



కూకట్‌పల్లి భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవింలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఆయనతో పాటు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుకట్‌పల్లి

ఎస్ఎన్‌డీపీ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుర్గం చెరువు వద్ద చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, ఎస్ఎన్‌డీపీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం లేక్స్ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడుతోపాటు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి దుర్గం చెరువు పరిసరాలను కమిషనర్ ఇలంబర్తి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెరువు నిర్వహణ, వరద నీరు, మురుగు నీరు సమస్యలను సమీక్షించారు. స్థానిక నివాసితులు, వాకర్ల నుంచి అభిప్రాయాలను సేకరించారు. వరద నీరు, మురుగు నీటి ప్రస్తుత పరిస్థితిని ఎస్.డబ్ల్యూ.డి కన్సల్టెంట్, హెచ్.ఎం.డబ్ల్యు, ఎస్.ఎస్.బి ద్వారా సమగ్రంగా పరిశీలించిన తర్వాత మురుగునీటి లైన్ల నిర్మాణాన్ని చేపట్టాలని లేక్స్ అడిషనల్ కమిషనర్‌కు సూచించారు. హైటెన్షన్ కేబుల్ లైన్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకున్న తర్వాత ఎస్ఎన్‌డీపీ పనులను కొనసాగించాలని సీఈని ఆదేశించారు. ట్రాఫిక్, అనుబంధ విభాగాలతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని శేరిలింగంపల్లి జోన్ కమిషనర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్ఎన్‌డీపీ చీఫ్ ఇంజినీర్, ఎస్ఈ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి, లేక్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

- సమస్యలను వెల్లబుచ్చిన స్థానికులు
- పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మంగళవారం కంటోన్మెంట్ వార్డ్ 6 లోని అంబేద్కర్ నగర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మురికి కాలువలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే అంబేద్కర్ నగర్ బస్తీ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందన్న అంశంపై స్థానికులు అయోమయంలో ఉన్నారని స్థానికులు సమస్యను ఎమ్మెల్యేకు తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏసీపీతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాల్సిందిగా సూచించారు. అలాగే డ్రయినేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సైదులు, అజయ్ కుమార్, బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

- ఎర్రగడ్డ పరిధిలో భవనాన్ని కూల్చివేసిన జీహెచ్ఎంసీ అధికారులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అక్రమ నిర్మిస్తున్న బిల్డింగ్‌ని జీహెచ్ఎంసీ సర్కిల్ 19 టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించామని టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ నరేష్ తెలిపారు. జీహెచ్ఎంసీ సర్కిల్ 19 సుల్తాన్ నగర్ ఇంటి నెంబర్ 8-4-544/369, వికాసపురి, ఎర్రగడ్డ పరిధిలో గ్రౌండ్, రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని 3,4,5, పెంట్ హౌస్ వరకు అనుమతి లేకుండా ఇంటి యజమాని నిర్మించాడు. మూడో అంతస్తు నిర్మిస్తున్న సమయం నుంచే అక్రమ అతస్తులు వేయవద్దని నోటీసులు జారీ చేస్తున్నా. ఇంటి యజమాని లెక్కచేయకుండా నిర్మాణాలు చేపట్టాడు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అక్రమ అంతస్తులు నిర్మించే వారిని ఆఫీస్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని, నిర్మాణాలు చేపట్టవద్దని ఎన్ని రకాలుగా చెప్పినా కూడా అక్రమ అంతస్తులు నిర్మిస్తున్నారని టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ నరేష్ పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం సర్కిల్ 19 ఏసీపీ ప్రసీద, నాక్ ఇంజినీర్లు మౌనిక, స్పందన రావుతో కలిసి వెళ్లి అనుమతి లేని మూడు అంతస్తులను, పెంట్‌హౌస్‌ను పూర్తిగా తొలగించామన్నారు. సర్కిల్ 19 పరిధిలో గతంలో ఉన్న జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కొంతమందికి నోటీసులు ఇచ్చి వెళ్లారని, ఎస్ఓగా తాను వచ్చి నాలుగు నెలలు మాత్రమే అయిందని, నూతనంగా టౌన్ ప్లానింగ్ ఏసీపీగా ప్రసీద 15 రోజుల క్రితమే రావటం జరిగిందని, నాక్ ఇంజినీర్లు మౌనిక, స్పందన రావు రెండు నెలల క్రితం సర్కిల్ 19కు రావడం జరిగిందని అన్నారు. అయిన కూడా తాము వచ్చినప్పటి నుంచి రెండు నెలలు పూర్తిగా ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు చేయుటకు, ప్రతిరోజు డ్యూటీలు చేశామని, అయినా కూడా ఇప్పటివరకు 26 మందికి, అనుమతి లేకుండా నిర్మిస్తున్న ఇంటి యజమానులకు నోటీసులు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఎనిమిది నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని, త్వరలో అక్రమ నిర్మాణదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి కూల్చివేస్తామని టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ నరేష్ తెలిపారు. అనుమతి లేని అంతస్తులు నిర్మించి, కూల్చిన తర్వాత ఇంటి యజమాలు నష్టపోవద్దని అలాంటి వారిని హెచ్చరించారు.

బీసీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

కామారెడ్డి డిక్లరేషన్ సందర్భంగా బీసీ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కామారెడ్డి డిక్లరేషన్‌కు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి బడ్జెట్ నుంచే 20 శాతం నిధులు బీసీల కోసం ఖర్చు చేస్తామని హామీ ఇచ్చి మోసగించారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా అందులో బీసీల కోసం కేవలం 9200 కోట్లు కేటాయించారని, అందులో ఖర్చు చేసింది కేవలం 6150 కోట్లు మాత్రమేనని మండిపడ్డారు. రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే ఏడాదిలో ప్రవేశపెట్టే బడ్జెట్లో జనాభా కనుగుణంగా 42 శాతం బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ లేక బీసీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రియింబర్స్‌మెంట్ ఇవ్వకపోతే వందలాది విద్యార్థులకు నిరసన చేయడంతో పాటు రక్తంతో రాహుల్‌కు లేఖ రాస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఓవర్సీస్ విద్యా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుర సంఘాల జేఏసీ చైర్మెన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుమార్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజూరు సాగర్, జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్, యువ జన సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహ నాయక్, నాయకులు కౌలె జగన్నాథం, కడారి వెంకటేష్ గౌడ్, జాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీలో పర్యటించిన సీపీఐ(ఎం) నాయకులు



- ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్ యాదగిరి నగర్ బస్తీలో సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) నాయకులు మంగళవారం పర్యటించారు. ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీధి స్తంభాలకు ఉన్నటువంటి కేబుల్ వైర్లు తొలగించాలని, ఆరు నెలలుగా వెలగని వీధిలైట్లు వెంటనే రిపేరు చేయించాలని సీపీఐ(ఎం) నాయకులకు స్థానికులు విన్నవించారు. మంచినీరు డ్రయినేజి కలిసి నల్లా నీరు వస్తుందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీరు ప్రెషర్ సరిగా రావడం లేదు, ఎక్కువ ప్రెషర్‌తో ఎక్కువ సేపు మీరు అందించాలని కోరారు. దోమల బెడద, డంపింగ్ యార్డ్ నుంచి దుర్వాసనతో చుట్టుపక్కన ఉండేటటువంటి ఇండ్ల వారు తీవ్ర విష జ్వరాలకు గురవుతున్నారు. బస్తీ దవాఖానకు, అంగన్వాడి సెంటర్‌కు నల్లా కనెక్షన్ లేక మంచినీరు వాడుకోవడానికి వాటర్ లేక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు, బస్తీ దవాఖాన బిల్డింగుకు నల్ల కనెక్షన్ వెంటనే ఇవ్వాలి. సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ కమిటీ అధికారులను కోరడం జరిగింది. సమస్యలు పరిష్కరించకపోతే బస్తీ ప్రజలతో కలిసి పోరాటాల చేస్తామని తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు ప్రజలతో సీపీఐ(ఎం) ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్, కమిటీ సభ్యులు, వై యాదగిరి, ఎన్వి పాపారావు, గడసందు బిక్షపతి, జె స్వామి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలు దొంగిలించిన మహిళలు అరెస్ట్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/ అమీర్‌పేట్

ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గురుమూర్తి నగర్ వినాయక టెంపుల్‌లో ఇద్దరు మహిళలు రెండు విగ్రహాలను దొంగిలించారు. ఈ సంఘటన ఈ నెల 8న జరిగింది. వారిని 48 గంటలలోనే ఎస్సార్ నగర్ పోలీస్ అరెస్టు చేసి వారి వద్ద నుంచి విగ్రహాలు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డీఐ.గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం, ఏ 1- ఆడిదల స్వర్ణలత భర్త (లేటు) సునీల్ కుమార్, ఏ2 జె.పావని భర్త వాసుదేవ్ ఇద్దరూ అక్క చెల్లెలు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1 ఎన్‌బీటీ నగర్‌లో నివసిస్తున్నారు. ఇద్దరు కలిసి గురుమూర్తి నగర్‌లో గల వినాయక టెంపుల్ నుండి శివ పార్వతి పంచలోహ విగ్రహం, సత్యనారాయణ స్వామి విగ్రహం రెండు దొంగిలించారు. అదే రోజు టెంపుల్ పూజారి నవీన్ కుమార్ గుర్తించి, ఎండోమెంట్ ఆఫీసర్ నరేందర్ రెడ్డికి తెలియజేశారు. ఈవో నరేందర్ రెడ్డి వెంటనే ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ ఎస్సార్ నగర్ ఏసీపీ వెంకటరమణకు ఆదేశాలు జారీ చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, డీఎస్ఐ సూరజ్, సిబ్బంది వెంటనే అన్ని కోణాలలో కేసు దర్యాప్తు చేపట్టి, నేరం చేసిన ఇద్దరు మహిళలను గుర్తించి, వారి వద్ద నుంచి విగ్రహాలు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించామని మీడియాకు తెలిపారు.

గౌరీ నగర్ మసీదు వద్ద కొత్త స్తంభాలు ఏర్పాటు



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ గౌరీ నగర్ మజీద్ దగ్గర కరెంటు పోల్ విరగడంతో వాటి స్థానంలో కొత్త కరెంటు పోల్‌ను అధికారులు ఏర్పాటు చేశారని, బీఆర్ఎస్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఇలియాజ్ బాగ్, నదీమ్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ మాసాన వివిధ మసీదుల దగ్గర 2 కరెంటు పోల్స్ ప్రమాదకరంగా ఉన్నాయని, రెండు కొత్త కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సమాచారం ఇచ్చామన్నారు. వారు వెంటనే కరెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మాట్లాడి 2 కరెంటు పోల్స్ ఏర్పాటు చేశారని అన్నారు. తక్షణమే స్పందించి నూతన కరెంటు పోల్స్ వేయించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డీఈ, ఏడీలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇజజ్ బాయ్, షేక్ కలీమ్, మజీద్ ఈ బాదర్ అధ్యక్షులు నవాజ్ ఘోరి, తదితరులు పాల్గొన్నారు.

కంటి క్యాన్సర్ విస్మరిస్తే ప్రాణాంతకం కావొచ్చు

- డాక్టర్ స్వాతి కల్కి



నవతెలంగాణ-బంజారాహిల్స్

కంటి క్యాన్సర్ విస్మరిస్తే ప్రాణాంతకం కావచ్చునీ హెడ్-ఆర్బిట్ అండ్ ఓక్యులర్ ఆంకాలజీ, ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ డాక్టర్ స్వాతి కల్కి ఆందోళన వ్యక్తం చేశారు. చాలామంది క్యాన్సర్ ఊపిరితిత్తులు, రొమ్ము లేదా చర్మానికి సంబంధించిందే.. కానీ క్యాన్సర్ కండ్లను కూడా ప్రభావితం చేస్తుందని తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. కంటి క్యాన్సర్ అరుదయినప్పటికీ త్వరితంగా గుర్తించకపోతే అది ప్రాణాంతకం కావచ్చునీ దీనిపై అవగాహన అవసరమని శాశ్వతంగా చూపు పోవడానికి లేదా కంటిని పూర్తిగా తీసివేయడానికి దారితీయవచ్చునీ అన్నారు. దురదృష్టవశాత్తూ అవగాహన లోపం కేసులు తీవ్రమైన దశలో గుర్తించబడటానికి దారితీస్తున్నదనీ ఆ దశలో చికిత్స ఎంపికలు పరిమితమవుతాయన్నారు.

భారతదేశంలో పెరుగుతున్న కంటి క్యాన్సర్ భారం

ప్రపంచవ్యాప్తంగా భారతదేశం కంటి క్యాన్సర్ ముఖ్యంగా బాల్య కంటి క్యాన్సర్లు అత్యధిక భారాన్ని మోస్తున్నదన్నారు. పిల్లలలో ప్రాణాంతకమైన కంటి క్యాన్సర్ రెటినోబ్లాస్టోమా ఇతర దేశాలకంటే ఎక్కువగా మన దేశంలోనే ఉన్నదనీ ప్రపంచవ్యాప్తంగా రెటినోబ్లాస్టోమా కేసులలో అత్యధిక సంఖ్య ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోనే నమోదవుతున్నాయని తెలిపారు. పెద్దవారిలో ఉన్న సాధారణ కంటి క్యాన్సరులలో ఆక్యులర్ సర్ఫేస్ స్క్వామస్ నియోప్లాసియా (ఓఎస్ఎస్ఎన్) సెబాసియస్ గ్లాండ్ కార్సినోమా ఉన్నాయన్నారు.

పదేండ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో ఓఎస్ఎస్ఎన్ ప్రధాన కంటి క్యాన్సర్, సెబాసియస్ గ్లాండ్ కార్సినోమా మన దేశంలో అత్యంత సాధారణ కనురెప్పల క్యాన్సర్ అన్ని కనురెప్పల క్యాన్సర్లలో దీని వాటా 53శాతం పాశ్చాత్య దేశాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ శాతమనీ, పశ్చిమ దేశాలలో సాధారణ కంటి క్యాన్సర్ అయిన యూవియల్ మెలనోమా భారతదేశంలో చాలా అరుదన్నారు.

కంటి క్యాన్సరుకు ప్రమాద కారకాలు

కణితి రకంపై ఆధారపడి, జన్యుపర కుటుంబ కారకాలు, జాతి, యూవీకి గురికావడం, రోగనిరోధక శక్తి తగ్గిన పరిస్థితులు, ధూమపానం వంటి వ్యక్తిగత అలవాట్లతో సహా వివిధ ప్రమాద కారకాలవలన కంటి కాన్సర్‌లను అభివృద్ధి చెందుతాయనీ కొన్ని క్యాన్సర్లు లేత రంగు కండ్లు, వయస్సు ఇప్పటికే ఉన్న కంటి పరిస్థితులతో కూడా ముడిపడి ఉంటాయనీ సూచించారు.

కంటి క్యాన్సర్ సూచనలు లక్షణాలు

లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవచ్చు, ఇది కంటి క్యాన్సరును త్వరగా గుర్తించడంలో ఉన్న పెద్ద సవాళ్ళలో ఒకటి? తరచుగా ఇది క్రమబద్ధమైన కంటి పరీక్షలలో బయటపడుతుంది అందుకే, త్వరిత నిర్ధారణకు క్రమబద్ధమైన కంటి పరీక్షలు చాలా ముఖ్యమనీ దీనికి అవగాహన ఎంతో అవసరమని తెలిపారు.

తెలుగు మీడియమంటే చిన్న చూపా..

- మేకపోతుల నరేందర్ గౌడ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

కోచింగ్ సెంటర్‌లకు లాభం కలిగేలా గ్రూప్1 పలితాలు ఉన్నాయని, తెలుగు మీడియం మంటే అంతా చిన్న చూపా అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం సోమజిగూడా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఓయూ జేఏసీ పాలడుగు శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. గ్రూప్1 ఫలితాలలో బీసీ, ఎస్టీ, ఎస్సీ అభ్యర్థులకు తీవ్రంగా అన్యాయం జరిగిందనీ ఆరోపిస్తూ.. టీజీపీఎస్ చైర్మెన్ బుర్ర వెంకటేశం ఐఏఎస్, భుజంపై బాధ్యత పెట్టి బీసీ, బలహీన వర్గాల నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసారనీ ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి వంద మంది ర్యాంకుల వివరాలు వారి పరిక్ష వివరాలు పూర్తి స్థాయి సమాచారం పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. వారు ప్రిపేర్ అయ్యిన కోచింగ్ సెంటర్ల వివరాలు బట్టబయలు చెయ్యాలనీ మాతృభాష తెలుగులో గ్రూప్1 రాసిన అభ్యర్థులపై వివక్షత చూపడం ఎందుకు.. మాతృభాషలో ఎందుకు చదివాము అని అభ్యర్థులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారనీ తెలిపారు. గ్రూప్1 పేపర్ రి కౌంటింగ్ కాదు రి వాల్యువేషన్ (మూల్యాంకనం) చెయ్యాలనీ డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్షల్లో ఒక సామాజిక వర్గం అభ్యర్థులకు అవకాశాలు ఇచ్చి వారికి ఉన్నత పదవులు కట్టబెట్టడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందనీ అన్నారు. రోల్ రిజర్వేషన్లు తుంగలో తొక్కి ఓన్‌గా వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, అభ్యర్థులను ఓపెన్‌లో చూపించే దిశగా కుట్ర జరుగుతుందనీ, గత పదేండ్ల నుంచి అశోక్ నగర్ హాస్టల్లో ఉంటూ ఐదు రూపాయల భోజనం చేస్తూ కుటుంబాలను అప్పుల్లోకి నేట్టి మరి చదువుతున్న విద్యార్థుల పరిస్థితిపై ప్రభుత్వానికి చెప్పాలనీ పలువురు విద్యార్థులు తమతో మాట్లాడినప్పుడు వారి ఆవేదన వర్ణనాతీతమనీ వెంటనే ప్రభుత్వం దీనిపై విచారణ కమిటీ వేసి తక్షణం చర్యలకు పూనుకోవాలని లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధగాని ఫౌండేషన్ చైర్మెన్, సుధగాని హరిశంకర్ గౌడ్, దేశగాని సాంబ శివ గౌడ్, నగిరి ప్రవీణ్ కుమార్, జాతీయ ఓబీసీ విద్యార్థి సంఘం ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరగని భిక్షపతి గౌడ్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, దాసరి మూర్తి, రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, అన్నగౌడ్ నారా గౌడ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఉప్పునూరి రాజా గౌడ్, పవర్ కపిల్, రాష్ట్ర ఈసీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన పజ్జూరి పావనీరెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కాప్రా ప్రాంతంలో త్వరలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ రాఘవరెడ్డి, చిందం బాల్ నర్సింహా, చెప్యాల నాగేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ..వ్యక్తి మృతి



నవతెలంగాణ -శామీర్‌పేట

ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బూస బాలయ్య (60) చాయ్ తాగడానికి తుర్కపల్లిలో మెయిన్ రోడ్డు (రాజీవ్ రహదారి) దాటుతుండగా ద్విచక్ర వాహనదారుడు ఆక్టీవా (బి ఆర్ నెం.టిఎస్ 08జి జె 2377)పై హైదరాబాద్ నుండి సిద్దిపేట్ వైపుకు వెళుతుండగా మార్గ మధ్యలో తుర్కపల్లి వద్ద రోడ్డు దాటుతున్న బాలయ్యను ఆక్టీవాతో ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయమైంది. వెంటనే చికిత్స నిమిత్తం సిద్ధిపేట జిల్లా వంటిమామిడిలోని ఆర్‌వీఎం హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించారు. కాగా ఆక్టివా నడుపుతున్న వ్యక్తికి కూడా తలకు ముఖానికి గాయాలు కావడంతో అదే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని జీనోమ్ వ్యాలీ పోలీసులు తెలిపారు.

బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-కాప్రా

జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని బండబావి ప్రాంతంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌లు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, తదితర అంశాలపై జోనల్ కమిషనర్, ఎమ్మెల్యే బండారి చర్చించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ త్వరలోనే పనులు చేపడుతామని, ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ సీఈ భాస్కర్ రెడ్డి, ఎస్ఈ నిత్యానంద, స్పోర్ట్స్ వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, ప్రాజెక్ట్స్ డీఈ ఉమారాణి, ప్రాజెక్ట్స్ ఈఈ రోహిణీ, ఏఈఈ భరత్ భూషణ్, డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, భానురి రాకేష్, వేణు గౌడ్, వాసుచారి, శ్యామ్, రాజు, సాయి, నరసింహ గౌడ్, కృష్ణ, బాలయ్య గౌడ్, చారి, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ బోరు మరమ్మతులకు కృషి చేస్తా



- బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటూ పవర్ బోరు మరమ్మతులకు కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌ల సూచనల మేరకు మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్‌లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో రెండు బోర్లు పాడైపోయాయని దానివల్ల కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తన సొంత నిధులతో పవర్ బోరు మరమ్మతులకు చర్యలు చేపడతానని రాము యాదవ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకన్న, భైరు అనిల్, కాటంరాజు, క్యాటరింగ్ శ్రీనివాస్, చిట్టిబాబు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్ పనుల్లో నాణ్యత పాటించండి



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లిలో ప్రభుత్వం చేసిన హెచ్‌ఎండీఏ లే అవుట్ పనుల్లో నాణ్యతా లోపాలున్నాయని హెచ్‌ఎండీఏ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంపల్ల పద్మారెడ్డి, హేమంత్ కుమార్‌లు అన్నారు. మంగళవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ హెచ్‌ఎండీఏ నిర్మాణ పనుల్లో గుత్తేదారు కనీస నిబంధనలు పాటించకపోవడంతో పనులు జరుగుతున్న సమయంలోనే పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌ఎండీఏ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన పనులు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మ్యానువోల్స్ నిర్మాణాలకు గోనెసంచులు చుట్టి వాటర్ క్యూరింగ్ కూడా చేయడం లేదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి లేఅవుట్ ఉనికికే ప్రమాదం ఏర్పడి ప్లాట్ యజమానులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. జూన్ నెల నాటికి పూర్తి కావాల్సిన పనులు 10శాతం పనులు కూడా పూర్తి కాలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు జరగకపోవడంతో పాటు నత్తనడకన సాగుతున్నాయని వెల్ఫేర్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది.

అంతర్జాతీయ చెఫ్ పోటీల్లో మేడ్చల్ మహిళ ప్రతిభ



- నాలుగు బంగారు, రెండు కాంస్య పతకాలు కైవసం

నవతెలంగాణ-మేడ్చల్

అంతర్జాతీయ బేకరీ చెఫ్ 17వ ఎడిషన్ ఇండియన్ క్యులినరీ ఆర్ట్ ఛాలెంజ్ పోటీలలో మేడ్చల్‌కు చెందిన మహిళ ఉత్తమ ప్రతిభ కనబరించింది. మార్చి నాలుగో తేదీ నుంచి మార్చి8వ తేదీ వరకు ఢిల్లీ వేదికగా నిర్వహించిన పోటీలలో మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన ఎంఎస్ దివ్య సారిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు బంగారు పతకాలు, రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈ పోటీల్లో దాదాపు 800 మంది అంతర్జాతీయ చెఫ్‌లు పాల్గొనగా లైవ్ డిస్‌ప్లేలు, లైవ్ ప్రెజెంటేషన్‌లు, లైవ్ కుకింగ్ వంటి దాదాపు విభిన్న విభాగాలతో ఈ పోటీలు నిర్వహించారు. కాగా గిర్మాపూర్ గ్రామానికి చెందిన మహిళ ఈ ఘనత సాధించడం గొప్ప విషయమని పలువురు అభినందనలు తెలిపారు.



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మంగళవారం రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు మర్యాదపూర్వంకంగా కలిసి శాలువాతో సన్మానించారు. -నవతెలంగాణ,ఉప్పల్

పైప్‌లైన్ వేశారు..వాటర్ మరిచారు..!

- రెండేండ్లుగా మంచి నీటి కోసం ఎదురుచూస్తున్న ఎలిఫెంట్ కాలనీ వాసులు
- అధికారుల చుట్టు తిరిగినా ఫలితంశూన్యం
- 900 మంది కుటుంబాలకు తప్పని నీటి కష్టాలు





నవతెలంగాణ-కీసర

మంజీరా నీటి పైప్ లైన్ వేసి వాటర్ ఇవ్వకుండా జలమండలి అధికారులు రెండేండ్లుగా నీళ్ల ఇవ్వకుండా కాలయాపన చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరానికి చేరువలో ఉన్న నాగారం మున్సిపాలిటీ, గోధుమకుంట గ్రామంలోని ఎలిఫెంట్ కాలనీలో ఈ దుస్థితి నెలకొన్నది. ఎలిఫాంట్ కాలనీలో సు మారు 900 మంది కుటుంబాలు నివాసం ఉంటున్నారు. 2022ఏడాదిలో జలమండలి అధికారులు కాలనీలోని ప్రజల కోసం మంజీరా పైప్ లైన్ వేసి రెండేండ్లు గడిచినా కాలనీకి మంజీరా నీరు రావడం లేదని పలు మార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు మండి పడుతున్నారు.వేసవికాలం వస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో ప్రజలు ఎలిఫెంట్ కాలనీకి మంజీరా నీరు రాకపోవడంతో బోర్లలోని నీళ్ల తగ్గుముఖం పట్టడంతో మంచినీటి కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీకి మంచినీటి సమస్య పరిష్కరించపోతే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని కాలనీ వాసులు హెచ్చరించారు.

మంచి నీటి సమస్యను పరిష్కరించాలి



రెండేండ్లుగా ఎలిపాంట్ కాలనీలో మంజీరా నీరు రాకపోవడంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని బోర్ల నుంచి వచ్చే వాటర్ వాడుకోవాల్సి వస్తుంది. అనుకోకుండా ఇండ్లల్లోని బోర్లకు రిపేర్‌కు వస్తే ఇబ్బంది పడుతున్నాం. దీంతో ఇటు బోర్లు చెడిపోయి..అటు మంజీరా నీరురాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనీ జలమండలి అధికారులు ఎలిఫెంట్ కాలనీకి మంజీరా నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

- కోటేశ్వరరావు, కాలనీవాసి.



'ఉప్పల్'లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ సర్కిల్‌లో రూ. 4119. లక్షల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. రామంతపూర్ వార్డు ఇందిరా నగర్ మెట్ల గల్లిలో రూ. 88.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్, సీసీ రోడ్డు పనులకు, కోటి రూపాయాలతో రామంతపూర్ రజక సేవా సంఘం, అంబేద్కర్ సేవా సంఘం మొదటి అంతస్తు భవన నిర్మాణ పనులకు, బాలకృష్ణా నగర్, కేటీఆర్ నగర్‌లలో కోటి 20 లక్షల వ్యయంతో 450/300 డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులకు, ఉప్పల్ భగాయత్ ఫేజ్-1లో నీటి సరఫరా వ్యవస్థ, సీవరేజ్ సిస్టం పటిష్టత, మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 25.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా రూ. 6.26 కోట్లతో సూర్య నగర్, శ్రీరామ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ, శేష సాయి నగర్, సౌత్ స్వరూప్ నగర్, స్వరూప్ నగర్, సత్య నగర్, టీ.వీ. కాలనీలలో సీసీ రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు, ఉప్పల్ సర్కిల్ భరత్ నగర్ రామాలయం కాలనీ వద్ద రూ.1.52 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ రీమోడలింగ్, స్ట్రామ్ వాటర్ డ్రైన్, సీసీ రోడ్డు పనులకు, ఉప్పల్ సర్కిల్ డివిజన్ 14 లోని పద్మావతి కాలనీ, ఆనంద్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, 7హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో రూ.4.88కోట్ల వ్యయంతో ప్రస్తుత సీవరేజ్ లైన్లను రీమోడలింగ్ చేసేందుకు శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉప్పల్ - నారపల్లి ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, ఉప్పల్ నుండి ఘట్కేసర్ వరకు కొత్తగా ఐటీ కారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ నలుమూలలా మెట్రో రైలు, తీసుకువస్తామని, కాలుష్యం లేని బస్సులను తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కలెక్ట్ గౌతం పొత్రు, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్లు రజిత, బండారు శ్రీవాణి, బొంతు శ్రీదేవి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు



నవతెలంగాణ - చర్లపల్లి

స్థానికుల ఫిర్యాదు మేరకు మల్లాపూర్ నోమ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఇంటర్నల్ రోడ్డును ఆక్రమించి నిర్మించిన టాయిలెట్‌ను, మెట్లను, అరుగులను సోమవారం కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ రాజేందర్, న్యాక్ ఇంజనీర్ అశ్వినీ, చైన్‌మెన్లు బాలరాజ్, గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

- నల్గొండజిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి
- ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరేష్



నవతెలంగాణ- మేడ్చల్

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలించిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందపురం నరేష్ అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న కారణంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన పెరుమాళ్ళ ప్రణయ్‌ను 2018లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతీరావు హత్య చేయించిన విషయం తెలిసిందే. ప్రణయ్ హత్య కేసులో సోమవారం నల్గొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత యువకుడు పెరుమాళ్ళ ప్రణయ్ వైశ్య కులానికి చెందిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే కారణంతో అమృత తండ్రి మారుతీరావు హత్య చేయించాడని తెలిపారు. మారుతీరావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని, మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతో పాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధిస్తూ ఇచ్చిన తీర్పును సీపీఐ (ఎం) సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృతకు ప్రభుత్వం పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకారహత్యలు జరిగాయని గుర్తు చేశారు. ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు. కుల దురహంకారులను పౌరసమాజం, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. నాడు మారుతీరావుకు మద్దతుగా అంతకులకు అండగా ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరిని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల బంధువులు ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం పొంచి ఉందన్నారు. పోలీసులు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమురయ్య రమేష్, నర్సింగ్ రావు, ప్రశాంత్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్సిటీలో ఫార్మల్ ఇన్ ఫార్మల్ యాక్టివిటీస్ ప్రోగ్రాం



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురంలో ఉన్న అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగంలో వన్డే ఇన్ హౌస్ మేనేజ్మెంట్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విద్యార్థులు ఫార్మల్, ఇన్‌ఫార్మల్ ఆక్టివిటీస్‌ను నిర్వహించారు. విభాగంలో బిజినెస్ క్విజ్, యంగ్ మేనేజర్, అడ్ మాడ్ షో, ఫైనాన్షియల్స్ సవెంజర్ హంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించడం వలన భవిష్యత్తులో వారు పాల్గొనే ఉద్యోగ అవకాశాలు, ఇంటర్వ్యూలో వారికి ఉన్న క్రియేటివిటీని సందర్భానికి అనుకూలంగా ఎలా వాడుకోవాలో, నిర్ణయాలు ఎలా తీసుకోవాలో నేర్చుకున్నామని పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఎం. మహిపతి రావు, విభాగ అధిపతి డాక్టర్ వి. విష్ణు వందన, ప్రొఫెసర్ పీఎస్ఎస్ మూర్తి, ప్రొఫెసర్ ఎంమంరావు, ప్రొఫెసర్ సంపత్, ప్రొఫెసర్ వేణుగోపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్స్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన్‌కల్‌లో వెంచర్ కమాన్, గేటు తొలగింపు

- ఆ దారి గుండా రైతులు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న యజమాన్యం
- డీపీవోకు ఫిర్యాదు అందడంతో కూల్చేసిన గ్రామపంచాయతీ అధికారులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని నూతన్‌కల్ గ్రామంలో ఓ వెంచర్ నిర్వాహకులు అక్రమంగా భారీ కమాన్,గేట్ నిర్మించి ఆ దారిగుండా స్థానిక రైతులు, గ్రామస్తులు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాగా అట్టి నిర్మాణాలపై డీపీవోకు ఫిర్యాదులు అందడంతో మంగళవారం ఏంపీవో సునీత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారులు జేసీబీతో కుల్చివేశారు. గ్రామంలోని సర్వే నంబర్లు 653, 672, 681, 682, 663లలో మంతేనా ఇన్ ఫ్రా రియల్ ఎస్టేట్ నిర్వాహకులు హెచ్‌ఎండీఏ, గ్రామపంచాయతీ నుండి నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దాదాపుగా 150 నుండి 200 ఎకరాలలో భారీ ఫార్మ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటు చేశారు. కాగా ఈ వెంచర్ చుట్టూ నిర్వాహకులు ప్రహరీ నిర్మించారు. దీంతో వెంచర్ లోపల పొలాలు ఉన్న రైతులు తమ వ్యవసాయ భూముల్లోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులను లోపలికి వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ పొలాలను తమకు అమ్మాలంటూ వెంచర్ నిర్వహకులకు ఒత్తిడి తెస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వెళ్లి బుచ్చారు. ఇతరులకు భూములు అమ్మితే రోడ్లుబంద్ చేస్తామని అంటున్నారని తెలిపారు. ఇదే విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి సదరు ఫార్మ్ ల్యాండ్ నిర్వాహకులకు దారికి అడ్డుగా నిర్మించిన ఆర్చ్, రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు గ్రామపంచాయతీకి అందజేయాలని నోటీసులు జారీ చేశారు. సదరు వెంచర్ నిర్వాహకుల నుండి ఎలాంటి సమాచారం రాకపోవడంతో కూల్చి వేశారు. తిరిగి ఏదైనా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కూల్చివేతల్లో ఎంపీవో సునీత, పంచాయతీ కార్యదర్శిలు ఉమాదేవి, రమణారెడ్డి, ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత

- సౌకర్యాలు లేమి



నవతెలంగాణ -అల్వాల్

అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్వేత బాధ్యతలు స్వీకరించినప్పటికీ, సిబ్బంది కొరత, సౌకర్యాల లేమి కారణంగా వైద్య సేవలు అందడం కష్టంగా మారింది. షామీర్‌పేట్ ఆరోగ్య కేంద్రంలో డిప్యూటేషన్ మీద విధులు నిర్వహించి అల్వాల్ ప్రాథమిక కేంద్రంలో పూర్తి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ శ్వేతకు డాక్టర్ యాకేందర్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. అయితే సిబ్బంది కొరత కారణంగా రోగులకు సరైన సేవలు సకాలంలో అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్వేత రాకతో ఆరోగ్య కేంద్రం అన్ని విధాల సౌకర్యాలు కల్పించవచ్చని ఆశించినప్పటికీ ఫలితం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. అరకొర సిబ్బందితో పూర్తి స్థాయి వైద్య సేవలు అందించడం సాధ్యం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతను తీర్చి, సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

దళిత సంఘాల జేపీసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్‌కు సన్మానం



నవతెలంగాణ - చర్లపల్లి

దళిత సంఘాల నాచారం డివిజన్ జేపీసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్‌ను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సన్మానించారు. మంగళవారం దళిత సంఘాల జేపీసీ నాయకులు కార్పొరేటర్‌ను వారి నివాసంలో కలిశారు. దళిత సంఘాల జేపీసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్ ఎన్నిక కావడం అభినందనీయమని, శ్రీరామ్‌తో తనకు 25 ఏండ్ల అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన జేపీసీ నాయకులను కార్పొరేటర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, మారయ్య, పొరపాక అంజి, వెంకటేష్, దాసరి కర్ణ, సంతోష్, మహేష్, అశోక్ కుమార్, సురేందర్, పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం కార్యలయంలో నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ఫతేనగర్‌కు చెందిన జె. కల్పన (రామనాథ్) ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన ఒక లక్ష పది వేల రూపాయల చెక్కును అందజేశారు.

కాలేజీల్లో అడ్వాన్స్ అడ్మిషన్స్..

- టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రులకు కాలేజీల ఫోన్ కాల్‌ల మోత
- ఇండ్ల చుట్టూ కాలేజీ పీఆర్వోల ప్రదక్షిణ
- ఇప్పుడైతే ఫీజు తగ్గింపు.. పది ఫలితాల తరువాత ఫీజుల వాత
- త్వరపడండి అడ్వాన్స్ అడ్మిషన్స్ తీసుకోండంటూ ప్రయివేటు కార్పొరేట్ కాలేజీల సీట్ల దందా





నవతెలంగాణ-కూకట్‌పల్లి

పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, కార్పొరేట్ కళాశాలల గాళం, 2025 సంవత్సరానికి గాను, పది పరీక్షలు ప్రారంభం కానేలేదు. పరీక్షలు ఈ నెల 21 న ప్రారంభమై ఏప్రిల్ రెండున ముగుస్తాయి.

అయినప్పటికీ మీ పిల్లలకు కళాశాలలో చేర్పించండంటూ, ప్రతి రోజూ కళాశాలల సిబ్బంది, విద్యార్థుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ.. మా కళాశాలలో ఇపుడు చేర్పిస్తే ఫీజులో తగ్గింపు ఇస్తాం. ఆలస్యం అయితే మీకు ఫీజులో తగ్గింపు ఉండదు. తొందరగా చెర్పిస్తే ముప్పై నుంచి యాభై శాతం ఫీజులు తగ్గింపు ఉంటుంది. తరువాత ఐతే ఎలాంటి తగ్గింపు ఉండదు. కాబట్టి అడ్వాన్స్‌గా మా కాలేజీలో చేర్పించండి అంటూ విద్యార్థుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ.. వారి తల్లి దండ్రులను సతమతం చేస్తూ, కాలేజి యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తుంది.

ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్స్‌కు గాలం



ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలను అతిక్రమించి, కళాశాలల యాజమాన్యాలు, పదవ తరగతి పరీక్షలకు నాలుగు నెలల ముందు నుంచే, కాలేజీల బ్రోచర్‌లు పట్టుకుని విద్యార్థుల ఇండ్ల చుట్టూ సిబ్బందిని తిప్పుతూ విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నా. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. పాఠశాలలు, ట్యూషన్ సెంటర్ల నుంచి విద్యార్థుల తల్లిదండ్రు ల ఫోన్ నంబర్లు సేకరించి ప్రతి రోజు వారికి కాల్స్ చేస్తూ.. ముందుగానే అడ్మిషన్స్ తీసుకుంటే ఫిజులో తగ్గింపు చేస్తాం. అంటూ రిపీటెడ్ కాల్స్ చేసి, విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నారు.. కాలేజిలో చేర్పించడమే లక్ష్యంగా కాలేజీ సిబ్బంది వ్యవహరిస్తున్నారనీ ఇది సరైన విధానం కాదు. చదువు కొనుక్కోమని వ్యాపారం మొదలు పెడుతున్నారు. నిబంధనలపై అవగాహన లేని తల్లిదండ్రులు కొందరు అడ్వాన్స్‌గా అడ్మిషన్స్ తీసుకుని, పది ఫలితాలు వచ్చిన తరువాత కాలేజి మార్చుకోవాలని ఆలోచించి, అడ్వాన్స్‌గా ఇచ్చిన ఫీజు తిరిగి అడిగితే అవి వెనక్కి ఇవ్వకపోవడంతో.. హుండిలో వేశామని తల్లిదండ్రులు వొదులుకుంటున్నారు. గతంలో అకడమిక్ ఇయర్‌లో చాలా మంది ఇలా మోసపోయిన వారు ఉన్నారు. కాబట్టి తల్లి దండ్రులు సైతం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇకనైనా ఇంటర్ బోర్డు అధికారులు ఇలాంటి కాలేజీల యాజ మాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-టీటీడీపీ సీనియర్ నాయకులు శ్రీరామోజు శివకుమార్

పదవ తరగతి పరీక్షలకు ముందు ఒక లెక్క తరువాత ఒక లెక్క..



ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనను ఏ మాత్రం పట్టించుకోకుండా, పదవ తరగతి పరీక్షలకు ముందు ఒక లెక్క. పరీక్షలు పూర్తి అయ్యాక ఒక లెక్క అనే విధానంతో కాలేజి యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులలో బ్యారాలు కొనసాగిస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అలాగే కూకట్‌పల్లి ప్రాంతంలోని, ప్రయివేటు కార్పొరేట్ కళాశాలల్లో, అడ్మిషన్ ఓపెన్ అని బోర్డు పెట్టుకొని, అడ్మిషన్స్ దందా ధైర్యంగా చేసుకుంటున్నాయని, అకాడమిక్ ఇయర్ పూర్తి కాకముందే, పదో తరగతి విద్యా ర్థుల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి.. మా కళాశాలలో అడ్మిషన్ తీసుకోండి అంటూ కూరగాయలు కొనుక్కునే విధంగా బ్యారాలాడి అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. పిఆర్‌ఓలను పెట్టి అడ్మిషన్ చేయిస్తూ.. బ్రోకర్ దందా చేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయం ఇంటర్ బోర్డు అధికారుల, దృష్టికి తీసుకెళ్లిన ఫలితం మాత్రం ఉండటంలేదని అధికారులు ఏ మాత్రం పట్టించుకోవ డం లేదు. ప్రయివేటు, కార్పోరేట్ విద్యాసంస్థల యజమానులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఆఫర్ అనే పేరుతో అడ్మిషన్ చేసుకోవడం సిగ్గుచేటు. పదో తరగతి పరీక్ష కాక ముందే అడ్మిషన్ తీసుకుంటే ఒక లెక్క, పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యాక ఒక లెక్క... అనే విధానం కూడా శ్రీ చైతన్య నారాయణ కళాశాల యజమాన్యం తీసుకు వచ్చిందన్నారు. ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ముందస్తు అడ్మిషన్ తీసుకుంటున్న కార్పొరేట్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్

ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ అన్నారు. కూకట్‌పల్లి డివిజన్‌లోని హనుమాన్ నగర్ బస్తీలో, ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ (ఎం) కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో.. వివిధ బస్తీలల్లో ఉన్నటువంటి, స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. సమ స్యలు పరిష్కరించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుంద న్నారు. హనుమాన్ నగర్ బస్తీలో సమస్యలపై తనిఖీ చేయగా.. అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, మంచినీటి సమస్య, వీధిలైట్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, బస్తీలోని బోరు రిపేరు, అండర్ గ్రౌండ్ డ్రయి నేజీ బాగు చేయాలని బస్తీవాసులు కోరారు. హనుమాన్ నగర్ బస్తీ దవాఖానాను ప్రతి రోజూ శుభ్రపరచాలి అని, వీటన్నిటినీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రం అయ్యే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి.ధర్మారావు, ఏ.రంగారెడ్డి, పోలయ్య, కృష్ణారావు, చలపతిరావు, జ్యోతి పాల్గొన్నారు.

జీడిమెట్లలో భారీ అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్లలోని సుభాష్ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక ప్లాస్టిక్ ట్రే గోదాంలో డంపు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నిప్పు అంటుకొని మంటలు చెలరేగాయి. మంటలు ఎగిసిపవడంతో దట్టంగా పొగ అలుముకుంది. దాంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ప్లాస్టిక్, ఫైబర్ వంటి అగ్నికి సహాయ పడే పదార్థాలు గోదాంలో ఉండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. గోదాంలో మంటలు అంటుకున్నాయని గుర్తించిన కార్మికులు వెంటనే బయటకు పరుగు తీసి బయటపడ్డారు. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా లేదా అనే విషయం స్పష్టత రావాల్సి ఉంది.

భయాందోళనలో స్థానికులు....

దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళన చెందారు. గోదాంలో నిలువ ఉన్న రసాయన పదార్థాలు ఉంటే, అదనపు ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పోలీసులు, అగ్నిమాపక విభాగం ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ లేక వేరే కారణమా అనే దానిపై విచారణ కొనసాగుతోంది. సమీపంలోని పారిశ్రామిక యూనిట్లకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో జరిగిన ఈ ప్రమాదం భారీ ఆస్తి నష్టం, స్థానికుల భయాందోళనకు కారణమైంది. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ యజమానులు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం



నవతెలంగాణ-నిజాంపేట్

సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చర్జి కొలను హనుమంత రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బాచుపల్లి పార్టీ కార్యాలయంలో ప్రగతి నగర్ రెండో డివిజన్‌కు చెందిన వీరస్వామికి చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి నాలుగు లక్షల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు పత్రాలను వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి, 126వ డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మారావు, ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివకుమార్, మల్లేష్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

4వ డివిజన్ సమస్యలను పరిష్కరించండి..

ప్రగతి నగర్ నాలుగో డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరిం చాలంటూ వివిధ బస్తీలకు చెందిన కాలనీ వాసులు మంగళవారం బాచుపల్లిలోని కాంగ్రెస్ కార్యాల యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డిని కలిసి అభ్యర్థించారు. డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ కుమార్, ఒకటవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి,126వ డివిజన్ అధ్యక్షులు గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పద్మారావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులుగా ఫణింద్ర



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఐఎన్‌టీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిమాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి తెలియజేశారు. ఎంతో బాధ్యత గల పదవి కాబట్టి బాధ్యతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి భాధ్యతలు అప్పగించిన ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరికి, కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌కి, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుని కలిసిన వారిలో 114 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్, రాకేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'స్పార్కింగ్ సైబరాబాద్' దూకుడు

- ఒక్క నెలలోనే 24వేల లీటర్ల వ్యర్థాల నిర్మూలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైబరాబాద్‌లో పట్టణ వ్యర్థాలను తగ్గించే దిశగా ఒక ముఖ్యమైన చర్యగా, ఇనార్బిట్ మాల్స్ 'స్పార్కింగ్ సైబరా బాద్' కార్యక్రమం, నిర్మాణ్ ఎన్జీవో భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి మద్దతుతో కేవలం ఒక్క ఫిబ్రవరి నెలలోనే 24వేల లీటర్ల పొడి చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితపు వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను విజయవంతంగా తొలగించింది. ఇనార్బిట్ మాల్స్, నిర్మాణ్ ఎన్జీవో, జీహెచ్ఎంసీ భాగస్వామ్యంతో "స్పార్కింగ్ సైబరాబాద్" ప్రాజెక్ట్‌ను జనవరి నెలలో ప్రారంభించగా, ఈ యంత్రాలు ప్రస్తుతం ఇనార్బిట్ మాల్ నుంచి 4 కిలో మీటర్ల పరిధిలో పని చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఇనార్బిట్ మాల్స్ యాజమాన్యం మంగళవారం మాట్లాడుతూ కేవలం ఫిబ్రవరి 1 నుంచి 28వ తేదీ మధ్య ఈ ఆటోమేటెడ్ ఎలక్ట్రిక్ లిట్టర్ పికప్ యంత్రాల ప్రభావం చూసి తాము ఆశ్చర్యపోయినట్టు తెలిపారు. నగరంలో పారిశుధ్యం, పరిశు భ్రతను మెరుగుపరచడానికి ఈ యంత్రాలు వ్యూహాత్మకంగా అధిక రద్దీ ఉన్న ప్రదేశాల్లో మోహరించబడ్డాయి. కొండాపూర్ (బొటానికల్ గార్డెన్), మాదాపూర్ (ఇనార్బిట్ మాల్, దుర్గం చెరువు పార్క్), హైటెక్ సిటీ (శిల్పారామం పార్క్, హైటెక్ సిటీ ఫుడ్ స్ట్రీట్, హైటెక్స్ ఆర్చ్), గచ్చిబౌలి (డీఎల్ఎఫ్) స్ట్రీట్ ఫుడ్ ఏరియా, రాయదుర్గం మెట్రో స్టేషన్) వంటి అధిక రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఈ యంత్రాలు చురుకుగా పని చేస్తున్నాయని నివేదిక హైలైట్ చేస్తుంది. వారానికి 6 రోజులు పనిచేసే ఈ యంత్రాలు పరిశుభ్రమైన పార్కులు, టెక్ హబ్‌లు, బహిరంగ ప్రదేశాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి, తద్వారా నివాసితులు, సందర్శకులు ఇద్దరికీ పర్యావరణాన్ని గణనీయంగా మెరుగుపరు స్తున్నాయి.

జేకే ఆర్ట్‌క్రాఫ్ట్ అండ్ డోర్మకాబా ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ఆకాంక్షల కారణంగా నగరంలో పనితీరు ఆధారిత జీవనశైలి, యాక్సెస్ సొల్యూషన్‌ల కోసం డిమాండ్ పెరుగుతోంది. ఈ మార్పును గుర్తించిన జేకే ఆర్ట్‌క్రాఫ్ట్, డోర్మకాబాతో కలిసి లగ్జరీ గృహాలు, బోటిక్ హెూటళ్లు, ఆధునిక కార్యాలయ స్థలాలకు అత్యాధునిక పరిష్కారాలను అందించే నగరంలోని అతిపెద్ద లైఫ్‌స్టైల్ షోరూమ్‌లలో ఒక దాన్ని గ్రాండ్‌గా ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ ప్రత్యేక అనుభవ కేంద్రం సౌందర్యాన్ని కార్యాచరణతో మిళితం చేసే ప్రీమియం లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల క్యూరేటెడ్ ఎంపికను ప్రదర్శిస్తుంది. ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, వివేకం గల ఇంటి యజమానుల కోసం రూపొందించబడిన ఈ షోరూం ఆధునిక జీవన వాతావరణాలను మెరుగుపరిచే ప్రపంచ స్థాయి పరిష్కారాలను అన్వేషించడానికి ఒక-స్టాప్ గమ్యస్థానం. డోర్మకాబా ఇండియా ఎండీ నటేష్, జేకే గ్రూప్ ఇండియా చైర్మెన్ నేమ్‌చంద్ గాలా, ఐఐఐడీ చైర్మెన్ ఆర్చ్ నిరూప్ రెడ్డి, ఆర్చ్ పల్లవి అంచూరి, ఆర్చ్ రవి అంచూరి ఈ షోరూమ్‌ను అధికారికంగా ప్రారంభించారు. "అధునాతన, అధిక పనితీరు గల జీవనశైలి ఉత్పత్తులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ షోరూం ఆవిష్కరణ, చక్కదనాన్ని కలిపి, కస్టమర్లు వారి అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా పరిష్కారాలను అనుభవించ గల స్థలాన్ని సృష్టిస్తుంది" అని మార్కెట్ ఇండియా ఎస్‌వీపీ నటేష్ బాలకృష్ణ అన్నారు.

సృష్టికి మహిళలే మణిహారం



- కొలుకుల శశికళ జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సృష్టికే మహిళలు మణిహారమని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని జగద్గిరి గుట్ట డివిజన్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ సతీమణి కొలుకుల శశికళ జగన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని కన్యక పరమేశ్వరి ఆలయంలోని కమిటీ హాల్‌లో మంగళవారం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలను ఆమె సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహించిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రవేశపెట్టి మహిళలకు గౌరవం లేకుండా చేసిందని ఆరోపించారు. మహిళల సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని శ్రీదేవి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఉషారాణి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్వాహకులు రఘునందన్ రావు, హరిప్రియ, సిఓ.కిషోర్ కుమార్, డివిజన్ మహిళ నాయకురాళ్లు కొలుకుల జ్యోతి, వరమ్మ, సుజాత, లక్ష్మీజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అరుణ మహిళా ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లులను ఇతర మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి, వివిధ రకాల ఆటల పోటీలను ఇతరత్రా కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న మహిళల విజయాలను గౌరవించడానికి, లింగ సమానత్వాన్ని సమర్థించడానికి జరుపుకుంటారని, ఈ మహిళా దినోత్సవం ప్రచార థీమ్ లింగ సమానత్వాన్ని సాధించడం, నెమ్మదిగా పురోగతిని పరిష్కరించడం, ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికలకు సాధికారత కల్పించడం కోసం నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థుల తల్లులు పాఠశాల మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయమే గెలిచింది

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలాపీర్



నవతెలంగాణ-నిజాంపేట్

ప్రణయ్ హత్య కేసులో న్యాయమే గెలిచిందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలాపీర్ అన్నారు. కోటి రూపాయల సుపారీ తీసుకొని దళిత బిడ్డ ప్రణయ్‌ను కిరాతకంగా హత్య చేసిన హంతకులకు నల్లగొండ జిల్లా కోర్టు తగిన శిక్ష విధించిందన్నారు. 2018లో కోటి రూపాయల సుపారీ ఇచ్చి తన అల్లుడు పెరుమాండ్ల ప్రణయ్‌ను మారుతీ రావు హత్య చేయించిన విషయం తెలిసిందే. హత్యకు పాల్పడ్డ వారిలో ఒకరికి మరణశిక్ష, ఆరుగురికి జీవిత ఖైదు నల్లగొండ జిల్లా కోర్టు విధించడం అభినందనీయమని సంఘం తెలిపింది. ఈ తీర్పుతో కుల దుర హంకారులకు కనువిప్పు కలగాలని సంస్థ అభిప్రాయపడింది. 2018 లో వైశ్య కులానికి చెందిన అమృతను పెరుమాండ్ల ప్రణయ్ మిర్యాలగూడకు చెందిన వ్యాపారవేత్త మారుతీ రావు కూతురు అమృతను, ప్రేమ వివాహం చేసుకున్నాడు. కుల అహంకారానికి లోనైన మారుతి రావు కోటి రూపాయల సుపారీ ఇచ్చి ప్రణయ్‌ని హత్య చేయించిన విషయం గుర్తు చేశారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకోగా.. మిగిలిన ఏడుగురు నిందితులను జిల్లా న్యాయమూర్తులు కఠిన శిక్షలు విధించారని అన్నా రు. కేసులో ఏ 2 శర్మకు ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. మంగళవారం కె.వి.పి.ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. బాల పేరు ఎం.కృపాసాగర్ ఎం.కృష్ణసాగర్‌లు సంయుక్తంగా ఒక పత్రిక ప్రకటనలో నిందితులకు శిక్షలు పడడాన్ని హర్షించారు. ప్రణయ్ హత్య కేసులో న్యాయం వైపు నిలబడిన మీడియాకు. కె.వి.పి.ఎస్ తోపాటు కలిసి పనిచేసిన సామాజిక సంఘాలకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత



- రూ.17 లక్షల 50 వేల విలువైన 700 కిలోలు స్వాధీనం
- సైబరాబాద్. ఎస్.ఓ.టి. బాచుపల్లి పోలీసుల దాడులు
- డ్రైవర్, క్లీనర్ సూత్రధారితో సహా అరెస్ట్

నవతెలంగాణ-నిజాంపేట్

నకిలీ పత్తి విత్తనాలను లారీల్లో తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. లారీలో తరలిస్తున్న 17 లక్షల 50 వేల విలువైన 700 కేజీల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని వ్యవసాయ శాఖ అధికారులకు సరుకును అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 9న పోలీసులకు కర్నూలు నుంచి నకిలీ పత్తి విత్తనాలు బీజీ-3 .14 సంచుల్లో సుమారు 700 కిలోల నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందింది. దీంతో బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఎస్.ఓ.టి పోలీసులతో కలిసి అక్రమ రవాణా చేస్తున్న లారీని పట్టుకోవడం జరిగింది. అందులో పోలీసులకు సమాచారం అందినట్టుగానే 700 కిలోల నకిలీ పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. నిందితుల వద్ద నుంచి మూడు సెల్ ఫోన్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కర్నూలుకు చెందిన ఆలూరు మాదన్న, కర్నూలు జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఆదర్శ, లారీ క్లీనర్ గొల్ల ఉదయ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు మాదన్న గతంలో యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ విత్తనాల కేసులో నిందితుడిగా ఉన్నాడు. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన లారీని, నకిలీ విత్తనాలను పోలీసులు సీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా నియమితులైన అక్షాంశ్ యాదవ్ మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, నేరశాతం తగ్గింపునకు అన్ని చర్యలు చేపట్టాలని డీసీపీని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌ను కలసిన కార్పొరేటర్

నవతెలంగాణ-హయత్ నగర్



జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని మంగళవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత వినతి పత్రం అందజేశారు. డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల చాలా కాలనీలో భూగర్భ డ్రైనేజ్, మంచి నీటి పైప్ లైన్ సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున హయత్ నగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని వినతిలో కోరినట్టు తెలిపారు.

మారుతున్న
టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు



- నాలుగు వందల శిక్షణ కార్యక్రమాలతో ఏడు వేల మంది అధికారులకు శిక్షణ
- 2025-26 వార్షిక ట్రైనింగ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా 2025-26 సంవత్సరానికి గాను షెడ్యూల్ ఆఫ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ వార్షిక క్యాలెండర్‌ను ఉన్నతాధికారుల సమక్షంలో కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర రావు మంగళవారం ఆవిష్కరించారు. కాలేజీలోని సెంటర్ ఫర్ క్లయిమేట్ చేంజ్, సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్, డిజైన్ ప్రొటోటైప్, ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్, ఫ్యాకల్టీ డెవెలప్ మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మేనేజిమెంట్ టెక్నాలజీ, మైనింగ్ డివిజన్, పవర్ అండ్ ఎనర్జీ డివిజన్, క్వాలిటీ ప్రొడక్షన్, వాటర్ రిసోర్సెస్ మేనేజిమెంట్, ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ, స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ తదితర విభాగాల్లో ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి మార్చ్, 2026 వరకు నిర్వహించాల్సిన శిక్షణ కార్యక్రమాలను అధికారులు ఖచ్చితంగా అమలు చేయాలని డాక్టర్ రామేశ్వర్ రావు ఆదేశించారు.

ప్రపంచంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించామని, శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీలు దేశంలో ఎక్కడున్నప్పటికీ వారితోనే శిక్షణ ఇప్పించాలని డైరెక్టర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఇంజనీరింగ్ ప్రొఫెషనల్స్‌కు ఎప్పటికప్పుడు నూతనంగా వచ్చే అన్ని నైపుణ్యాలు అవసరమవుతాయని, అందుకే వారిని వివిధ సెమినార్లు, వర్క్ షాప్స్, ఎడ్యుకేషనల్ టూర్స్, కాన్ఫరెన్సెస్, ఈ -లర్నింగ్ తదితర విధానాల ద్వారా ఉత్తేజపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చే సంస్థ ఆసియా మొత్తానికి హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ మాత్రమే ఉందని, జియో స్పెషియల్ సొల్యూషన్స్, స్మార్ట్ సిటీస్ ల్లో గ్రీన్ బిల్డింగ్స్ ఆవశ్యకత, కొండ ప్రాంతాల్లో నిర్మించే కట్టడాలపై సవాళ్లు, 3డి ప్రింటింగ్ ఆవశ్యకత, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, కాన్ ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్, ఎనర్జి అండ్ సేఫ్టీ ఆడిట్, మైనింగ్ జియాలజీ, ఐటీ సొల్యూషన్స్ ఇన్ డిస్కమ్, సిక్స్ సిగ్మా గ్రీన్ బెల్ట్, ఆటోమేషన్ ఇన్ మైక్రో ఇర్రిగేషన్, 5జీ, టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, డ్రోన్ టెక్నాలజీ తదితర సుమారు 400 కార్యక్రమాలపై రూపొందించినట్టు తెలిపారు. శిక్షణ వచ్చే నెల ఏప్రిల్ నుండి మార్చ్, 2026 వరకు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో శిక్షణ ఇవ్వనున్నట్టు డైరెక్టర్ రామేశ్వర్ రావ్ తెలిపారు. వీటితో పాటుగా ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ప్రభుత్వ కట్టడాలపై థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సర్వీసెస్ అందించనున్నట్టు డైరెక్టర్ తెలిపారు. స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ద్వారా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తించిన వివిధ మేనేజిమెంట్ కోర్సులు విద్యార్థులకు నిర్వహించడంతో పాటుగా వారికీ ప్లేస్ మెంట్స్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నట్టు ఆయన తెలిపారు.

1981 నుండి గత నాలుగున్నర దశాబ్దాలుగా ఏటా సుమారు మూడు నుండి నాలుగు వందల శిక్షణ కార్యక్రమాలను రూపొందించుకుని దేశంలోని వివిధ ప్రాంతాల్లోని వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న సుమారు ఆరు నుండి ఏడు వేల సిబ్బందికి హాస్టల్ సౌకర్యంతో కూడిన శిక్షణ ఇస్తున్నామన్నారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, మినిస్ట్రీ అఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్, మినిస్ట్రీ అఫ్ రూరల్ వాటర్ సప్లై, డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కేంద్ర జల జీవన్ మిషన్ తదితర శాఖలకు చెందిన కార్యక్రమాల రూపకల్పనలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాకీ రిసోర్స్ సెంటర్‌గా పనిచేస్తున్నదని అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాకు చెందిన వివిధ విభాగాలకు ఇప్పటికే ఐఎస్‌ఓ సర్టిఫికెట్స్ వచ్చాయని, తొమ్మిది సార్లు గోల్డెన్ పీకాక్ అవార్డులు వచ్చాయని, భవిష్యత్తులో ఈ సంస్థ ద్వారా మరెన్నో కార్యక్రమాలు రూపొందించుకుని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కృషి చేస్తుందని డైరెక్టర్ రామేశ్వర్ రావు అన్నారు. ఈ సమావేశంలో వివిధ హెడ్స్ అఫ్ డిపార్టుమెంట్స్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ పీ. శ్రీధర్, డాక్టర్ సాగర్, డాక్టర్ పీ. రాజారావు, సయ్యద్ అ్గర్, డాక్టర్ భరత్, శ్రీధర్ బాబు, ఎస్. లక్ష్మి కాంతారావు, కె.జె.అమర్నాథ్, అనితా అగర్వాల్, సాయికిశోర్, డాక్టర్ నరేష్, సీ.హెచ్. తిలక్ తదితరులు పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

- మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఎల్బీనగర్‌లో ఉన్న నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన అంతర్జాతీయ మహిళల దినోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలంటే కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వ్యాపారాలు సైతం స్వతహాగా చేయగలుగుతున్నారన్నారు. స్త్రీ అంటే మాతృమూర్తిగా ఒక అక్కగా, ఒక చెల్లెగా, ఒక భార్యగా, ప్రతి ఒక్క బాధ్యతను తన భుజ స్కంధాలపై వేసుకొని తన కుటుంబాన్ని చక్కబెడుతుందన్నారు. అటువంటి మహిళకు సమాజం ఎప్పుడు కృతజ్ఞత చూపాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన రెడ్డి జాగృతి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, కొట్టం మధుసూదన్ రెడ్డి, రెడ్డి జాగృతి మహిళ అధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, సిని నటుడు శివారెడ్డి, వివిధ రంగాల్లోనీ మహిళా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కార్ల అద్దాల బ్లాక్ ఫిలింల తొలగింపు



నవతెలంగాణ-చంపాపేట్

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా చంద్రాయణగుట్ట ఏసీపీ చంద్రకుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీను నాయక్, ఎస్సై మహమ్మద్ గని, ఏఎస్ఐ రమేష్ ట్రాఫిక్ పోలీసుల సిబ్బంది శివకుమార్, వెంకట్ రెడ్డి, రవికుమార్, రాజా వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లు ఐపీఎస్ కార్ల అద్దాలకు అంటించుకున్న బ్లాక్ ఫిలిం (టింటెడ్‌గ్లాస్) లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన అనేక ఘటనల నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసుల నేతృత్వంలో బ్లాక్ ఫిలింల తొలగింపుపై స్పెషల్ డ్రైవ్ జరుగనుందని తెలిపారు. కారు కిటికీలు, ముందు, వెనుక అద్దాలకు కనీసం 70 శాతం, సైడ్ గ్లాసులకు 50 దృశ్యమానత కలిగి ఉండాలని చెప్పారు. ఆర్టీవో అనుమతి లేకుండా టింటెడ్ గ్లాస్‌ను ఉపయోగించడం నేరమని, అందుకు జరిమానా విధిస్తామన్నారు. చాలామంది వేడిని, కాంతి ప్రసరణను తగ్గించేందుకు, గోప్యతను పెంచేందుకు, వాహనం రూపాన్ని మెరుగుపరుచుకోవడం కోసం టింటెడ్ గ్లాస్‌ను వాడుతారని, అయితే దేశంలో టింటెడ్ గ్లాస్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. బ్లాక్ ఫిలిం వాడకం సెక్యూరిటీ దృష్ట్యా కేవలం వీఐపీలకు మాత్రమే అనుమతి ఉందని, సామాన్య ప్రజలు ఎవరూ వాడడానికి వీలులేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం రోడ్డు లైన్ వద్ద వాహనాల తనిఖీ



నవతెలంగాణ-చంపాపేట్

చంద్రయాన్ గుట్ట నియోజకవర్గం పరిధిలోని శ్రీశైలం రోడ్ లైన్ వద్ద చంద్రయాన్‌గుట్ట పోలీస్ స్టేషన్ ఏసీపీ మనోజ్ కుమార్, సీఐ గురునాథ్ ఆదేశం మేరకు ఎస్సైలు కరీం, బి. పోచయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. నెంబర్ ప్లేట్ మార్పిడి చేస్తే చట్టరీత్య నేరమని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని హెచ్చరించారు. రాంగ్ రూట్, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనం ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర పత్రాలు లేని పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం

సీడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగ భూషణ్ చారి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

మిల్లెట్స్‌ను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగ భూషణ్ చారి అన్నారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ గత 15 రోజులుగా ఆరోగ్యకరమైన మిల్లెట్స్ ఆహారంపై అవగాహనా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సీడ్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాన్స మిల్లెట్స్ గ్రూప్ ద్వారా మహిళలకు 15 రోజులుగా మిల్లెట్స్ ఆహారంపై శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణలో తర్ఫీద్ పొందిన వివిధ రకాల మిల్లెట్స్ వంటకాలు వండి విక్రయించామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్‌జీఓ. ఎస్ రాజ్యలక్ష్మి, డాక్టర్స్ శ్రేయ, ఆర్‌పి రాజేందర్, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో
విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి



- విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- ఏఐఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 30శాతం నిధులు కేటాయించడంతో పాటు, విద్యాశాఖ మంత్రిని నియమించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. హయత్‌నగర్ మండల కేంద్రంలో మంగళవారం బొంగు అరుణ్ కుమార్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తైనా ఇప్పటికీ విద్యా రంగ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానాలను కొనసాగిస్తూ, విద్యా రంగ సమస్యలను నిర్లక్ష్యం చేయడం నిరాశను కలిగిస్తోందన్నారు.

శోభాయమానంగా మారిన విద్యా కమిటీలు

ప్రభుత్వం నియమించే విద్యా కమిషన్లు, ఇతర కమిటీలు కేవలం షోకేస్‌లుగా మారాయని మండిపడ్డారు. విద్యా రంగంలో నాణ్యతను పెంపొందించేందుకు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసేందుకు సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు, విద్యా రంగానికి ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచించిన విధంగా, కనీసం 20% నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి సక్రమంగా నిధులు వెచ్చించకుండా, వాటిని ప్రైవేటీకరణ వైపు నడిపే ప్రయత్నాలు విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలన్నారు. విద్యా రంగ సమస్యలు మరింత తీవ్రతరం కాకుండా ఉండాలంటే, విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. గత 15 నెలలుగా తెలంగాణకు విద్యాశాఖ మంత్రే లేకుండా ఉండటం విచారకరం అని అన్నారు. ఇది విద్యా రంగంలో పాలనాపరమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. మంత్రిని నియమించడం ద్వారా విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత దృష్టి సారించగలుగుతుందని అభిప్రాయపడ్డారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై చర్యలు..

రంగారెడ్డి జిల్లాలో అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అధికారిక గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, అకాడమీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి, విద్యార్థులను మోసం చేస్తున్న సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణి, జిల్లా సహాయ కార్యదర్శి చింత వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు ఈనపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరించాలి

- భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్



నవతెలంగాణ-చంపాపేట్

వినయ్‌నగర్ కాలనీలో నెలకొన్న మురుగు సమస్యను పరిష్కరించాలని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ రెండు నెలల నుండి ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని ప్రేర్న జేవెల్ రెసిడెన్సి వద్ద డ్రైనేజీ పైపులైన్ పొంగిపొర్లుతుందన్నారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినయ్ నగర్ కాలనీ భోజి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల రోడ్ ఎదురుగా రోడ్డు వరకు డ్రైనేజీ పైపు లైన్ పాతది కావడం వల్ల మురుగు వెనుకకు రావడంతో రోడ్డుపై పొంగిపొర్లుతుందని, కాలనీలలో వరద ఏరులై పారుతుందన్నారు. వరద తగ్గిన తరువాత వీధులన్నీ మురుగుతో బురదగా మారుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట జీహెచ్‌ఎంసీ సిబ్బంది, స్థానికులు తదితరులు ఉన్నారు.

చిత్రా లేవుట్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా



- పెండ్యాల నగేష్

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల సహకారంతో చిత్రా లేవుట్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెండ్యాల నగేష్ స్పష్టం చేశారు. కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం సమావేశాన్ని మంగళవారం కాలనీ కమ్యునిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారుల సహకారంతో కాలనీలో వంద శాతం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. చిత్రా లేవుట్ కాలనీలో సమగ్రాభివృద్ధి చేసి ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చి దిద్దడమే నూతన కార్యవర్గం లక్ష్యం అన్నారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కాలనీ కావడం, రంగారెడ్డి జిల్లా కోర్టు సమీపంలో ఉన్న కారణంగా వాహనదారులు కాలనీలో వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారని వివరించారు. అదే విధంగా ఎన్టీఆర్ నగర్ కూరగాయలు మార్కెట్‌కు వచ్చే వాహనదారులు కూడా ఇష్టారాజ్యంగా కాలనీ ప్రధాన రహదారిలో అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. పోలీసులు సహకారంతో ఈ సమస్యను అధిగమించడానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. చిత్రా లేవుట్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా పెండ్యాల నగేష్, ప్రధాన కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా మల్లిఖార్జున్‌లు ఎన్నికయ్యారు. అనంతరం కాలనీవాసులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.

ఎక్సైజ్ సీఐ గోపాల్‌కు నగదు బహుమతి



నవతెలంగాణ - చంపాపేట్

మలక్ పేట్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న జె. గోపాల్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ వి. బి కమలహాసన్ రెడ్డి నగదు బహుమతి అందజేశారు. మంగళవారం 2017లో మెదక్ జిల్లాలో సీఐ జే.గోపాల్ విధులు నిర్వహిస్తున్న గంగాధర్ వద్ద 4 కిలోల కల్లులో కలిపే మత్తు పదార్థం అల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. 2023లో మెదక్ స్టేషన్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఆయనకు 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.1 లక్ష జరిమానా విధించింది. ఎక్సైజ్ అధికారులు సిబ్బంది అండ్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ కమలహాసన్ రెడ్డి గోపాల్‌కు అభినందించారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు సహచర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, ఏసీలు, ఎక్సైజ్ సూపరిటెండెంట్, తెలంగాణ రాష్ట్ర డీసీలు, ఏసీలు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగూడ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ - చంపాపేట్

ఉప్పుగూడ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. కోటయ్య అన్నారు. ఉప్పుగూడ డివిజన్‌లోని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చంద్రాయణగుట్ట నియోజకవర్గం ఉప్పుగూడ డివిజన్లో, శంకర్బాగ్, సాయిబాబా నగర్, బస్తీలలో స్థానిక సమస్యల మీద సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ కోటయ్య, ఎం లక్ష్మమ్మలు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెబుతుంది కానీ వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఒక మాట.. ఇప్పుడు ఒక మాట మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి ఓటు వేసినందుకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు పేద కుటుంబాల వారు తమకు రేషన్ కార్డు లేదని, దానితోపాటు రేషన్ కార్డుకు సంబంధించిన వాటిపై సరుకులు బియ్యం, తప్ప వేరే నిత్యవసరాలు ఇవ్వడం లేదని తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల మీద దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగూడ శాఖ కార్యదర్శి కృష్ణ, లక్ష్మమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసు చేధన



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిపల్లికి చెందిన స్వరూప అనే వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లిన దొంగను నాగోల్ పోలీసులు 24 గంటల్లో పట్టుకున్నారు. మర్రిపల్లి గ్రామానికి చెందిన 70 సంవత్సరాల స్వరూప అనే వృద్ధురాలు తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం భూక్య తడా గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ తనకు చెందిన భూక్య శ్రీనివాస్ అనే వ్యక్తి వచ్చి ఆమె మెడకు చున్నీతో బిగించి.. బెదిరించి తన మెడలో ఉన్న రెండు వరుసల పుస్తెలతాడును దొంగి లించుకుని పోయినట్లు నాగోల్ ఎస్సై శివ నాగ ప్రసాద్ తెలిపారు. ఎల్బీనగర్ డీసీపీ సిహెచ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏసీపీ ఏ. కృష్ణయ్య ఆదేశాల మేరకు రెండు బృందాలుగా ఏర్పడి సీసీ ఫుటేజ్ ద్వారా దొంగతనానికి వినియోగించిన ద్విచక్ర వాహన నెంబర్ ఆధారంతో 24 గంటల్లో నిందితుని పట్టుకున్నారు. తర్వాత అతని వద్ద నుండి పూర్తిస్థాయిలో బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని, నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు. కేసు ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. సూర్య నాయక్, పి.శివనాగ ప్రసాద్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నాగోల్ పిఎస్ క్రైం సిబ్బంది అయిన కానిస్టేబుల్ సుభాష్, కానిస్టేబుల్ సాయిష్‌లను డీసీపీ ప్రవీణ్ కుమార్, ఐపీఎస్, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యలు అభినందించారు.

ఇన్సూరెన్స్ కంపెనీల ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ఉప్పల్

నేషనల్, న్యూ ఇండియా, ఓరియంటల్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలలో పనిచేస్తున్న ఆఫీసర్లు, ఉద్యోగుల జాయింట్ ఫోరం ఆధ్వర్యంలోమంగళవారం ఉప్పల్ న్యూ ఇండియా ఇన్సూరెన్స్ రీజినల్ కార్యాలయం వద్ద భోజన విరామ నిరసనలు నిర్వహించారు. ఈ నిరసనలో జంట నగరాలలో పనిచేస్తున్న ఆఫీసర్లు, ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా NIAOA నాయకులు సాయి గురు గోవింద్, NFGIE ప్రధాన కార్యదర్శి శ్రీ బాల సూర్య, GIEAIA హైదరాబాద్ బ్రాంచి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శివశంకర్, HRGIEA సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి, AIGIOBCEF ప్రధాన కార్యదర్శి సద్గురు నాయకునీ, NIAOA అధ్యక్షులు ఏ నారాయణ రావు తదితరులు ప్రసంగించారు. 1.8.2022 నుండి పెండింగ్ లో ఉన్న వేతన సవరణను వెంటనే సెటిల్ చేయాలని, ఫ్యామిలీ పెన్షన్ ను 30 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే లి యాజమాన్యం వాటాను ఎన్‌పీఎస్ ఉద్యోగులకు



14 శాతానికి పెంచాలని, , పెన్షన్ అప్డేషన్ సదుపాయం కల్పించాలని, ఉద్యోగులందరికీ 1995 పెన్షన్ స్కీం లోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలను బలోపేతం చేయాలి, పరిరక్షించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, జీఐపీఎస్ఏ ఇప్పటికైనా ఈ డిమాండ్లను 21.03.2025 లోపు పరిష్కరించకపోతే 27.03.2025 న ఒకరోజు సమ్మెలో దేశవ్యాప్తంగా నాలుగు ప్రభుత్వ రంగ సాధారణ భీమా కంపెనీలలో పని చేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు. జాయింట్ ఫోరం నాయకులు ఎస్ ఎస్ శైలజ, డాక్టర్ క్రాంతి రేఖ, శివ మౌనిక దేవి,వాజ్పేయి, గోపాలకృష్ణ, నాగార్జున రెడ్డి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT, AT:HYDERABAD
O.P.NO. 2700 OF 2024

BETWEEN:
T.Rani. ....Petitioner
AND
Annand Puri Goswamy and Others. ...Respondent

To,
1.K.Saviah,S/o.K.Mothilal,Occ:Auto Driver,R/o.H.No.17-2-533,Saidabad,Hyderabad. R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 16-04-2025.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M.Raman Goud
Advocates
Sai Nagar Colony ,Phase 1, balapur,Hyderabad

IN THE COURT OF THE HON'BLE XIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : SECUNDERABAD
O.S. No. 237 of 2025

Between:
1. Natesa Ramanathan,
2. Ramanatha Raghunath
3. Smt. Bala Thripura Sundari Rajagopalan, ...PLAINTIFFS
AND
1. The Tahsildar/Mandal Revenue Officer, Marredpally Mandal, Secunderabad
2. All Concerned ...DEFENDENTS

To,
All Concerned

Please take notice that the plaintiffs herein filed the above suit against the defendants / All concerned, for declaration of legal heirs. The plaintiffs are only legal heirs and successors of deceased **Late Smt. Padma Ramanathan,** who expired on 27-8-2024, the said suit stands posted to **07-04-2025** for your appearance. If you fail to appear before the Hon'ble Court on **07-04-2025 at 10.30 A.M.** the matter will be decided in your absence.

// By the Order of the Hon'ble Court //
Sd/- **GILALLA RAMCHANDER**
B.Com., LL.M, Advocate,
10-5-779/36, Venkat Nagar, Tukaram gate, Sec-bad-500017.
Cell.No. 9849974856

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR R. R. DISTRICT PRESENT SRI. SANTHOSH MANDALA, B.Tech, P.G.D, CL & IPR AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: R. R. DIST.
DISPUTE .NO: 466 OF 2024

BETWEEN:
M/s. SHREE KAVEENDRA CHITS PVT LTD ., 1956, having its registered Office situated at: H.No. 7-1, 1 st Floor, Above Axis Bank, Gayatri Nagar X Road, Near Karmanghat Hanuman Temple, R. R.Dist.., Telangana State-79., rep by its Authorised Signatory Sri. Turupu Indra Reddy. .....DISPUTANT

VERSUS

1. Geetha Akarapu, W/o. M. Vinod Kumar, aged 44 years, Occ: Senior Assistant, Emp Id: 1405669, O/o. District Collectorate Office, Ranga Reddy Distrtict Collectorate, at Kongara Kalan, R. R.District., R/o. H.No.3-113/3,Venkateswara Colony Road No.6, Saroor Nagar, Hyd-35
2. D.L. Hari Naik, S/o. Lachya Kimavath Naik, aged 52 years, R/o. H.No. 1-10-215/37A, Sri Chakripuram, Kushaiguda, ECIL Post, Hyd-62., Occ: Laboratory Asst (H), Emp No. DLH-017, O/o. Tata Institute of Fundamental Research., ECIL Post, Hyderabad-500062.
3. Hanma Kethavath S/o. Kethavath Balu, aged 51 years, R/o: H.No. 9-1-1/21/6, Bapu Nagar, Langar House, Hyderabad-500008., Occ: Secondary Grade Teacher, Emp No. 2500460, O/o. GGPS School, Ambedkar Nagar, Langar House, Hyd-08.
4. Srinivas Reddy Beecharaju, S/o. Late. Jairam Reddy, aged 50 years, R/o: Flat No. 10/2, New Type, ESI Staff Qtrs, ESI Hospital, SR Nagar, Hyderabad-500038., Occ: Senior Asst, Emp No.2549957, O/o. Medical Officer, ESI Dispensary, Kothur, R. R. District-509228.
5. Chandra Mohan Maktala, S/o. M. Dasaratham, aged 40 years, R/o: H.No. 5-4-68, Bhavani Colony, Premavathipet, Rajendranagar, Ranga Reddy District-500030., Occ: Record Asst, Emp No. 147942, O/o. District Collectorate Office, Ranga Reddy District Collectorate, Kongara Kalan,Ranga Reddy Dist-501510.
6. Sudeep Kumar Lingala, S/o. Late. L.Ram Raj, aged 54 years, R/o. H.No. 18-1-227/A/22, Arundathi Colony, Huppaguda, Hyderabad-500 053., Occ: Senior Reader, Emp. ID:2558722, O/o.Commissioner Printing, Stationary and Stores Purchase, Chanchalguda, Hyd-59.
7. Renuka Devi Krishnapuram, W/o. A.S. Vinod Kumar, aged 60 years, R/o. Flat No. 312, SUNYUGA IRIS, Doolapally, Qutbullapur, Medchal-Malkajgiri District., Occ; Superintendent, Emp No. 2573268, O/o. State Silviculturist, Dept. of Forest, Karthika Vanam, Dhulapally Villege, Qutbullapur Mandal, Medchal-Malkajgiri District. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 6,59,143-00 the same is posted to Date: 25-03-2025 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, RANGA REDDY DISTRICT:At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR) Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate(2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR,HYD-59.
98488 72146
COUNSEL FOR THEDISPUTANT

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No.2343 OF 2022

BETWEEN:
CANARA BANK,
Shaikpet Branch, Hdyerabad. ...Plaintiff
AND
Latha Swashakthi Sangam and others ...Defendants
07. Smt Gajwel Nagamani, W/o.Late Mutyalu, H.No.5-105/2/A, Serilingampally, Raidurgam, Golconda, Hyderabad-500 008.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 10-04-2025 for your appearance. If you fail to appear before the Honorable Court on **10-04-2025 at 10.30 A.M.** either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
DISHIT BHATTACHARJEE
B.SATISH
ADVOCATES
FLAT No.101 and 102, Nirman Tower, East Marredpally, Secunderabad-500 026
Mobile No.9949936611

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S.No.976 of 2025

Between:
Smt.Devara Konda Anjali & Others ...Plaintiffs
And
1.The Tahsildar, Khairtabad Mandal Hyderabad District. ...Defendants
To
All concerned ...Defendants.2
To,

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of deceased Late Devara Konda Srinivas who died intestate on 25-09-2024, due to ill-health against you and another before the Hon'ble Junior Civil Judge, Hyderabad District at Yellareddy guda and the above suit is posted on 08-04-2025 for objections. If any person/s he/she/they are having any objections he/she/they may appear before the Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad District Telangana on 08-04-2025 either in person through an Advocate, failing which the matter will be decided as Exparte in your absence.

(BY ORDER OF THE COURT)
MADHAVARAPU SIDDHARTHA RAO.
Advocate
Office@ Plot No.49, Banjar Green Colony, Road No-12, Banjara Hills, Hyderabad, Telangana-500034.
Office: 040-4590 6596.
Mobile: 8070555555.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR R. R. DISTRICT PRESENT SRI. SANTHOSH MANDALA, B.Tech, P.G.D, CL & IPR AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: R. R. DIST.
DISPUTE .NO: 266 OF 2024

BETWEEN:
M/s. SHREE KAVEENDRA CHITS PVT LTD., Gayatrinagar, having its registered Office situated at: H.No. 7-1, 1 st Floor, Above Axis Bank, Gayatri Nagar X Road, Near Karman ghat Hanuman Temple, R. R. Dist., Telangana State-500079., rep by its Authorised Signatory Sri. Turupu Indra Reddy. .....DISPUTANT

AND

1. Srinivas Narla, S/o. Ramakantham, aged 50 years, R/o. H.No. 5-24/12/A, Sai Ram Nagar, Jagityal, Sirisilla District-505327., Occ: Business, M/s. Janaki Rama Kirana General Stores., H.No. 42-263, Anjaiah Nagar, Jagathgiri Gutta, Kukatpally, Hyderabad-500037.
2. Kandavalli Mary Samadanam, D/o. Poleru, aged 53 years, R/o. H.No. 18-8-224/5/357, Rajanarasimha Colony, Saidabad, Hyd-59., Occ: SGT Teacher, Emp No. 1444042, O/o. CUPS School, Pahadi Shareef, Saroornagar Mandal, Ranga Reddy District.
3. Srihari Rasamalla, S/o. Pentaiah Rasamalla, aged 45 years, R/o. H.No. 7-1-246/3, Babu Jagjeevan raoColony, Balkampet, Fathenagar, Hyderabad-500016., Occ: Junior Asst, 2540412, O/o. Deputy Supdt. Engineer R & B, Rural Circle, Balkampet, Hyderabad.
4. K. Ananthaiah, S/o. Buchaiah, aged 51 years, R/o. H.No. 4-7-226/256, Saketh Nagar, Vikarabad-501101., Occ: Junior Asst, 1443193, O/o. Deputy Supdt. Engineer R & B, Rural Circle, Balkampet,Hyderabad.
5. Lokula Sravan Kumar, S/o. Late. Jagadeeshwaraiah, aged 58 years, R/o. Flat No. 309, 3 rd Floor, Sri Towers, Jayanagar, KPHB, Kukatpally, Hyd-500072., Occ: Business,
6. Lavanya Narla, W/o. Narla Srinivas, aged 48 years, R/o. H.No. 5-24/12/A, Sai Ram Nagar, Jagityal, Sirisilla District-505327., Occ: Business, M/s. Janaki Rama Kirana General Stores., H.No. 42-263, Anjaiah Nagar, Jagathgiri Gutta, Kukatpally, Hyderabad-500037.
7. Manideep Narla, S/o. Narla Srinivas, aged 25 years, R/o. H.No. 5-24/12/A, Sai Ram Nagar, Jagityal, Sirisilla District-505327., Occ: Business, M/s. Janaki Rama Kirana General Stores., H.No. 42-263, Anjaiah Nagar, Jagathgiri Gutta, Kukatpally, Hyderabad-500037 ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 8,76,912-00 the same is posted to Date: 25-03-2025 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: R.R. DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR) Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate(2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR,HYD-59.
98488 72146
COUNSEL FOR THEDISPUTANT

IN THE HON'BLE COURT OF THE III ADDL. CHIEF JUDGE-CUM-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS, AT HYDERABAD
M.V.O.P.NO.2205 OF 2022

Between:
Smt.P.Radha & another ....Petitioners
AND
Sri Rathlavath Gopal & 2 others ..Respondents

To
(R2)
Putta Linga Swamy Goud S/o. Dharmajah, Aged: 26 years, Occ: Owner of vehicle (Hundai) Car Bearing No. TS 09 FV 4456, R/o. H.No. 1-2-234/13/53 to 56, Flat No. 409, Reliance Residency, Domalguda, Hyderabad, - 500 020.

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 25-03-2025 for your appearance. Hence appear before the above said Court on **25-03-2025** at 10.30 am or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
C.S. Choudary, M.A., B.L., Advocate
H.No. 13-6-439/1/A/29, Balaji Nagar, Gudimalkapur, Hyderabad-500 006, Telangana State.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT AT: L.B.NAGAR
IA.NO.1638 OF 2023
IN
I.A.NO.374 OF 2023
IN
O.S.NO.161 OF 2023

BETWEEN:
J.Savithri Bai @ Janaki Bai & 3 others ...Petitioners/Plaintiffs
AND
G.Satyanarayana & others ...Respondents/Defendants

To
Challa Rama Krishna S/o. C.K.Sarma Aged about : 57 years, Occ: Service R/o. H.No.5-37-136, 4/18, Bridipet, Guntur, Andhra Pradesh ...Respondent/Defendant No.7

NOTICE

That the plaintiffs has filed the above suit for Partition of Suit Schedule Property against the defendants and the said matter is posted on 10.04.2025 for appearance of defendant no.7. In the I.A.no.1638 of 2023 Petition for proposed party as Respondent/ Defendant No.8 in suit in I.A.No.374 of 2023 in O.S.No.161 of 2023 against the proposed Respondents/Defendants, you are here by directed to appear before this Hon'ble court on 10.04.2025 at 10.30 a.m. before I Addl District Judge, Ranga Reddy At; L.B Nagar, either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/-
M/s.P.PRAVIN KUMAR
Advocates,
Hyderabad
CELL : 9848721264

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR R. R. DISTRICT PRESENT SRI. SANTHOSH MANDALA, B.Tech, P.G.D, CL & IPR AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: R. R. DIST.
DISPUTE .NO: 268 OF 2024

BETWEEN:
M/s. SHREE KAVEENDRA CHITS PVT LTD., Gayatrinagar, having its registered Office situated at: H.No. 7-1, 1 st Floor, Above Axis Bank, Gayatri Nagar X Road,Near Karman ghat Hanuman Temple, R. R. Dist Telangana State-79., rep by its Authorised Signatory Sri. Turupu Indra Reddy ......DISPUTANT

AND

1. Rajeshwar Goud Surakaram, S/o. Surakaram Ramulu Goud, aged 36 years, R/o. H.No. 5-160/B,Sri Lakshmi Nagar Colony, Gurramguda, Nadargul, Ranga Reddy District-501510., Occ: SGT Teacher, Emp No. 1754494, O/o. MPPS School, Veldanda Village &Mandal, Nagarkurnool District.
2. Pushpalatha Nadimpally, W/o. Rajeshwar Goud, aged 35 years, R/o. H.No. 5-160/B, Sri Lakshmi Nagar Colony, Gurramguda, Nadargul, Ranga Reddy District-501510., Occ: Business, M/s. Khanishka Enterprises., H.No. 5-78/2/A, Shop No. 2, Plot No. 113, Teacher's Colony,Guramguda,R.R.Dist-501510
3. Naresh Kanugula, S/o. Kanugula Dhargaiah, aged 35 years, R/o. H.No. 5-95,ChokkannapallyVillege, Veldanda Mandal, Nagarkurnool District-509360., Occ: SGT Teacher, EmpNo. 1754675, O/o. MPPS MG Thanda, Veldanda Mandal, Nagarkurnool District.
4. Jampula Shekar, S/o. J.Allaji, aged 48 years, Occ: SGT Teacher, Emp No. 1729642, O/o. MPPS Jupally, Charakonda Mandal, Nagarkurnool District-509324., R/o. H No.12-49, Tilak Nagar,Kalwakurthy, Nagarkurnool District-509324 and H.No. 7-19/B1/206, SSB Residency, Near Shivaji Statue, Turkayamjal, Ranga Reddy District.
5. Pole Anjaiah, S/o. Pole Nagaiah, aged 51 years, R/o. H.No. 2-61, Indra Nagar, Kalwakurthy, Nagarkurnool District-509324., Occ: Junior Technical Officer, Emp No. 1731363, O/o. District Panchayatraj Engineer, Nagarkurnool District. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 7,76,021-00 the same is posted to Date: 25-03-2025 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, R. R. DIST: At: PRASHANT H NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR) Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate(2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR,HYD-59.
98488 72146
COUNSEL FOR THEDISPUTANT

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT: KUKATPALLY
IN
O.S. NO 776 OF 2024

BETWEEN:
A.Yadamma and Others ... Plaintiffs
AND
The Tahsildar and All Concerned ... Defendant

To,
All Concerned Defendant

Please take notice that the above suit is filed against defendants to declare plaintiffs herein as legal heirs of Late A.Narsimulu Goud. The above Suit stands posted to **17-03-2025** for your appearance or through your Advocate if any objections in the said Court at 10:30a.m.If you fail to attend the above Court on the said date the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
MURALI MARABOINA
ADVOCATE
H.NO. 37-72/42B, J.J Nagar Colony, Sainikpuri, Secunderabad-94.
Cell No.9010262111

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT: CHEVELLA
O.S.NO.51 OF 2024

Between:
Y.Kamsamma and others ....Plaintiffs
AND
Chimpula Malla Reddy and others ....Defendants

To
Dharma Teja Bobba S/o. Dhanunjaya Rao Bobba, Aged about 34 years, Occ: Business, R/o. Flat No.503, Plot No.1383/97, Saiteja Residency, Near New Godavari Mens Hostel, Ayyappa Society, Madhapur, Hyderabad. Defendant.No.8

SUMMONS/NOTICE

Whereas the above named plaintiffs have filed the above said suit for partition and separate possession in respect of the suit schedule property against you and others and the same is posted to 27-03-2025 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed on 27-03-2025 at 10-30 A.M., failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
Advocate
Flat No. G-6, Om ChaitanyaSamrudhi Apartments, beside Bhavani Brothers Cloth Show Room, Langer House, Hyderabad.
Cell No. 9849564092

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR R. R. DISTRICT PRESENT SRI. SANTHOSH MANDALA, B.Tech, P.G.D, CL & IPR, AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: R.R. DIST.
DISPUTE .NO: 267 OF 2024

BETWEEN:
M/s. SHREE KAVEENDRA CHITS PVT LTD., Gayatrinagar, having its registered Office situated at: H.No. 7-1, 1 st Floor, Above Axis Bank, Gayatri Nagar X Road, Near Karmanghat Hanuman Temple, Ranga Reddy District., Telangana State-500079., rep by its Authorised Signatory Sri. Turupu Indra Reddy. .....DISPUTANT

AND

1. Satish Kumar Edigi, S/o. Shekar, aged 36 years, R/o. H.No. 9-17, YanmangandlaVillege,Nawabpet Mandal, Mahabubnagar District., Occ: Business, M/s. Swathi Integrated FacilityManagement Services., H.No. 10-4-638/8, Pochamma Basthi, Masab Tank, Hyderabad-28.
2. NarsimluMangali, S/o. Balram, aged 43 years, R/o.H.No.1-7-185/ A, RC Road,Mahabubnagar-509001, Occ:SGT Teacher,Emp No.1740968, O/o.Primary School Karoor,Nawabpet Mandal, Mahabubnagar Dist
3. Anitha Addula, W/o. Sathi Reddy, aged 45 years, R/o. H.No. 4-9-122/7, Mushkmahal, AttapurVillege, Rajendranagar Mandal, R.R.District. and H.No. 1-24, Koduparthy Villege, Thimmajipeta, Mandal, Mahaboobnagar District-509406.
4. Shaik Salman, S/o. Shaik Osman, aged 31 years, R/o. H.No. 18-13-8/N/193, Noori Nagar,Bandlaguda, Hyderabad-500005., Occ: Ward Boy, Emp No. PJNT-IV-16011, O/o. College of Agriculture, PJTSAU, Rajendranagar, Ranga Reddy Dist
5. Balraj Chakali, S/o. Chakali Balaiah, 35 years, R/o. H.No. 8-1-156/70/1, Brundavan Colony,Pallecheruvu, Rajendranagar, Ranga Reddy District-500005., Occ: Police Constable, Emp No.1466773, O/o. Police Station Madhapur, Hyd
6. Raman Goud Malela, S/o. Surya Goud, aged 45 years, R/o. H.No. 1-35, Vemula Addakal,Thunkinipur, Addakal Mandal, Mahaboobnagar District-509380., Occ: Driver, Staff No. 152504,O/o. TSRTC Mahaboobnagar Depot, Mahaboobnagar-5009001. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 4,86,296-00 the same is posted to Date: 25-03-2025 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, RANGA REDDY DISTRICT:At: PRASHAN TH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR) Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate(2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR,HYD-59.
98488 72146
COUNSEL FOR THEDISPUTANT

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.NO.374 OF 2023
IN
O.S.NO.161 OF 2023

BETWEEN:
J.Savithri Bai @ Janaki Bai & 3 others ...Petitioner/Plaintiffs
AND
G.Satyanarayana & others ...Respondents/Defendants

To
Challa Rama Krishna S/o.C.K. Sarma Aged about : 57 years, Occ: Service R/o. H.No.5-37-136, 4/18, Bridipet, Guntur, Andhra Pradesh ....Respondent/Defendant No.7

NOTICE

That the Plaintiff has filed the above suit for Partition of Suit Schedule Property against the defendants and the said matter is posted on 10.04.2025 for appearance of Respondent/Defendant No.7 in I.A.No.374 of 2023 for Temporary injunction against the Respondent/Defendant No.7, you are arrayed as Respondent/ Defendant No.7 in suit and I.A., hence you are hereby directed to appear before this Hon'ble Court on 10.04.2025 at 10.30 a.m. before I Addl District Judge, Ranga Reddy At; L.B Nagar, either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/-
M/s.P.PRAVIN KUMAR
Advocate,
Hyderabad
CELL NO.9848721264

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.NO.1636 OF 2023
IN
O.S.NO.161 OF 2023

BETWEEN:
J.Savithri Bai @ Janaki Bai & 3 others ...Petitioners/Plaintiffs
AND
G.Satyanarayana & others ...Respondents/Defendants

To
Challa Rama Krishna S/o. C.K.Sarma Aged about : 57 years, Occ: Service R/o. H.No.5-37-136, 4/18, Bridipet, Guntur, Andhra Pradesh ...Respondent/Defendant No.7

NOTICE

That the plaintiffs have filed the above suit for Partition of Suit Schedule Property against the defendants and the said matter is posted on 10.04.2025 for appearance of Defendant No.7 and in the above said suit and I.A.No.1636 of 2023 is filed to implead proposed party as Defendant No.8 in the main suit and I.A. and you are here by directed to take notice in I.A.No.1636 of 2023 and file counter in the same on 10.04.2025 before I Addl District Judge, Ranga Reddy At; L.B Nagar, either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/-
M/s.P.PRAVIN KUMAR
Advocates,
Hyderabad
CELL : 9848721264

IN THE COURT OF THE MACT CUM HON'BLE XXVI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
MV.O.P.No.1816 of 2023

BETWEEN:
K.Gopi. ...Petitioner.
AND
T.Venkataiah and others. ...Respondents.

To
Tumu Venkataiah S/o Tumu Narasalah, aged Major, Occ: Owner of DCM Vehicle bearing No.TS-07-UK-2776, R/o.H.No. 6-2-450, CBI Colony, Vanasthalipuram, Ranga Reddy District, Telangana State - 500 070 ...Respondent No.1.

Take notice that the above said O.P. is filed against you No.1 and against other respondents claiming the compensation under MV.Act in connection with injuries sustained by the petitioner in a road accident which was occurred on 25-05-2023 at about 03-00 hours at near EK Minar Masjid U turn, towards Habsiguda road, near RGI Cricket Stadium Uppal, Rachakonda by the driver of DCM Vehicle bearing No.TS-07-UK-2776 and the same is posted to 15-04-2025 at 10-30 AM for your appearance before the above said court. Hence your are hereby directed to appear before the above said court at 10-30 AM on the above said date either in person or through an advocate dully authorized failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT!!
K.SRINIVAS REDDY
D.RAJU, Advocates
Flat No.104, Jamuna Towers, Nalgonda X Roads, Malakpet, Hyderabad.-9848975038
Counsel for the petitioners.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
O.S.No.818 OF 2022

Between:
G.Shanker Bai ...Plaintiff
AND
Md.Kaisar and Others. ...Defendants

To,
1.Md.Kaisar S/o.Late Md. Raheemuddin, Aged about: not known, Occ: not known, R/o. H.No. 2-2-647/230/6A, Bagh Amberpet. Hyderabad. (Legal Heir of Md.Raheemuddin)
2.Md.Salahuddin S/o.Md. Shahbuddin, Aged about: 58 yrs, Occ: Osmania University Employee, R/o.H.No.M1/34, O.U. Campus Hyderabad.
4.Akkiligunta Nagesh, S/o. Yenkaiah, Aged about: 42yrs, Occ: Business. R/o. H.No. 2-3-673/1, Sai Nagar, Nagole, Hyderabad.

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of possession and mandatory injunction and to declare the sale deeds as null and void before the Hon'ble I Addl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri for All that piece of land, measuring 200 Sq. Yards equivalent to 167.22 sq. meters at Plot No. 336 under Survey Nos.751 & 752 at Korremula Village, Ghatkesar Mandal, Ranga Reddy District and bounded by NORTH: Plot No. 337 SOUTH: Plot No. 335 EAST: Road 30 feet wide WEST: Open Land. Therefore, you are hereby informed that if you have got any objection or interest should appear and file the same before the above sald Hon'ble Court on 27-03-2025 at 10.30 A.M through counsel or in person failing which the matter will decided on merits.

(BY ORDER OF THE COURT)
KOTA RAMCHANDRA REDDY
Advocate
M/S. KOTA LAW ASSOCIATES
H.No. 40-254/1/1, Raghavendra Nagar, Moula-Ali, Hyderabad -40.
Cell No. 98493 25055.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT AT: L.B.NAGAR
O.S.NO.161 OF 2023

BETWEEN:
J.Savithri Bai @ Janaki Bai & 3 others ...Plaintiffs
AND
G.Satyanarayana & others ...Defendants

To
Challa Rama Krishna S/o. C.K.Sarma Aged about : 57 years, Occ: Service R/o. H.No.5-37-136, 4/18, Bridipet, Guntur, Andhra Pradesh ...Defendant No.7

NOTICE

That the plaintiffs has filed the above suit for Partition of Suit Schedule Property against the defendants and the said matter is posted on 10.04.2025 for appearance of defendant no.7. You are as a Defendant no.7 hereby directed to appear before this Hon'ble Court on 10.04.2025 at 10.30 a.m. before I Addl. District Judge, Ranga Reddy At; L.B Nagar, either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/-
M/s.P. PRAVIN KUMAR
Advocate,
Hyderabad
CELL NO.9848721264

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DIST; AT: CHEVELLA
I.A.No.650 of 2024
IN
O.S.No.503of 2023

Between:
Puram Mahipal Reddy ...Petitioner/Plaintiff
AND
Jillela Ananthamma and others ...Respondents/Defendants

SUMMONS/NOTICE

17.Hemanth Manne S/o.M.Ananth Swaroop Aged 44yrs, occ:business, R/o.Plot no.111, B-Block, YSR Green Hills, ICRISAT Colony, PJ Rao Enclave Road, Gangaram, Tirumalgiri, Hyderabad-500050. ...Respondent/Proposed Defendants No.17

That the above case is filed by the plaintiff against you for the relief of partition and separate possession in respect of agricultural land bearing Sy.No. 300/2 extent Acs.0-10 Gts, situated at Janwada revenue village of Shankerpally Mandal, Ranga Reddy District. In this case the plaintiff filed a petition under Order 1 Rule 10 (2) of CPC seeking to add as defendant no.17. The said case is posted on 19-03-2025 for your appearance and counter either in personally or through your advocate at 10-30 A.M.. Else the matter will be decided as per law in your absence. Hence this Notice

// by order of the Court//
D.AMARENDER REDDY
J. Ramesh & K. Ramesh
Advocates
H.No. 17-1-382-R-96-B, RTC Officers Colony, Champapet, Hyderabad- 500 079
Cell No. 9246580655

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT AND SESSION JUDGE YADADRI BHONGIRI DISTRICT AT BHONGIRI
E.P.NO. 7 OF 2023
IN
O.S.NO.152 OF 2017

Between:
Kadiyala Naga Venkata Gopalkrishna. ...Decree Holder
AND
Vasireddy Ramesh ...Judgment Debtor

To.
Vasireddy Ramesh S/o V.N.Rao Aged about 60 Years, Occ: Business R/o Flat NO.507, Krish Meadows, Srinagar Colony, Hyderabad-500073

Please take notice the above mentioned Decree Holder filed above E.P. for recover of amount and the matter is posted for your appearance on 28-03-2025. Therefore make it convent to appear before the above said Hon'ble Court on **28-03-2025** at 10:30 A.M either directly or through a counsel otherwise the matter will be decided in your absence according to law.

(By the order of the court)
Sd/-
B.Ravi Shankar
(Advocate)
Office No.#305 C, Pancom Business Centre, Ameerpet X Road, Hyderabad-73
Cell.9849755088

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
I.A. No. 1300 OF 2019
IN
O.S.No. 40 OF 2016

BETWEEN:
Voltohm Electronics Equipment Rep. by its Managing Partner ...**Petitioner / Plaintiff**
AND
Sai Anpama Restaurant ...**Respondent / Defendant**
Achanta Gopinath & others ...**Respondents / Proposed Parties**

To
5 Nannapaneni Babu Rao S/o Late N. Ammaiah,R/o LIG-55, Dharmareddy Colony, Phase-II, Hydernagar, Kukatpally, Hyderabad - 072.
6. V. Vinod Kumar S/o V. Veeraiah Choudary, R/o 103, Mani Enclave, Vivekanandanagar Colony, R.K. Street, Kukatpally, Hyderabad - 072.
9. Nannapaneni Bhavani W/o N. Sathish Babu, R/o H.No.29, MIG-2, Near Autostand,9th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad - 072.
...Respondents/ Proposed Parties No. 5, 6 and 9.

Please take notice that the Plaintiff has filed the above suit against you and others for Eviction and Recovery of Arrears and the same is posted for your appearance on **24-3-2025,** kindly make it convenient to appear either in person or through an Advocate in the above said court at **10-30 A.M.** on the above said date, as otherwise the matter will be decided in your absence.

// BY ORDER OF COURT//
Sd/-
T. NARSIMHA REDDY
P. MAHESHWAR REDDY
ADVOCATE
H.No.42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040
Cell: 9849373312

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DIST; AT: CHEVELLA
O.S.No.503 Of 2023

Between:
Puram Mahipal Reddy ...Plaintiffs
AND
Jillela Ananthamma and others ...Defendants

SUMMONS/NOTICE

1.Jillela Ananthamma, w/o Late J.Parusharam Reddy, aged 60 yrs, occ; housewife, r/o H.No. 1-10/1, Nandigama Village and Mandal, R.R.Dist
2.Puram Vittal Reddy, S/o Late P.Laxma Reddy, aged 56 years, occ; agriculture, R/o.H.No.2-100, Miyakhangadda, Janwada, Shankerpally, R.R.Dist
6.Shankari Sujatha, W/o.S.Mahipal Reddy. aged 49 years, occ; housewife, R/o H.No.2-46/3, Reddy Colony, Pothireddypally, Sangareddy District-
12.Surapareddy Venu Gopal Reddy, S/o Surapareddy Venkatrami Reddy, aged 50 years, occ; business, R/o Plot No.s.53 & 54, Ram Naresh Nager, Hyder nager, Kukatpally, Hyderabad-Medchal-Malkajgiri District
15.Mudunoori Archana, w/o M.Ramesh Raju, aged 35 years, occ; housewife, r/o H.No. 4-18, Sriramnager Colony, Bahadurpally, Quthubullapur Mandal, Medchal-Malkajgiri District-
16.Kongalla Naga Venkata Narendra Kumar, s/o Krishna Rao, aged 46 years, occ; private employee, r/o H.No. 8-2-293/82/A /321H, Road No. 25A, Jublee Hills, Hyderabad ....Defendants

That the above case is filed by the plaintiff against you for the relief of partition and separate possession in respect of agricultural land bearing Sy.No.300/2 extent Acs.0-10 Gts, situated at Janwada revenue village of Shankerpally Mandal, Ranga Reddy District. The said case is posted on 19-03-2025 for your appearance and written statement either in personally or through your advocate at 10-30 A.M.. Else the matter will be decided as per law in your absence. Hence this Notice

// by order of the Court//
D.AMARENDER REDDY
J. Ramesh & K. Ramesh
Advocates
H.No. 17-1-382-R-96-B, RTC Officers Colony, Champapet, Hyderabad- 500 079
Cell No. 9246580655

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR R. R. DISTRICT PRESENT SRI. SANTHOSH MANDALA, B.Tech, P.G.D, CL & IPR AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: R. R. DIST.
DISPUTE .NO: 965 OF 2021

BETWEEN:
M/s. SNEHITHA CHIT FUND PVT.LTD., L.B.Nagar, is a Private Limited Company incorporated under the Indian Companies Act. 1956 (Act No. 1 of 1956) having its registered Office at H.No. 3-11-296/1B, Sri Shankar Colony, L.B.Nagar, Hyd, Telangana State., Represented by its Authorised Signatory Sri. S. Ravinder Reddy. .....DISPUTANT

VERSUS

1. Rajesh Kumar Sandubatla, S/o. S. Krishna, aged 38 years, R/o. H.No. 4-7-7/14/1, Division-4, Annapurna Colony, Nacharam, Uppal, Hyderabad., Occ: Business.
2. Santosh Kumar Sandubatla, S/o. S. Krishna, aged 41 years, R/o. H.No. 4-7-7/14/1, Division-4, Annapurna Colony, Nacharam, Uppal, Hyd., Occ: Employee, Emp No. 4699043, O/o. YES BANK LTD., 29-37-21, Ground Floor, Durga Agraharam, Eluru Road, Vijayawada, AP-520002.
3. Sandubatla Savitha, W/o. Rajesh Kumar, aged 35 years, R/o. H.No. 4-7-7/14/1, Division-4, Annapurna Colony, Nacharam, Uppal, Hyd Occ: Business, M/s. Grishma-2, Opp: Hyderabad Public School, Ramanthapur, Hyd-13.
4. Kommineni Madhukar, S/o. K. Venkata Ramana Rao, aged 37 years, R/o. Flat No. 505, Sai Raghava Residency, Plot No.42 to 48 and 96 to 102, Lane Beside Heritage Fresh, Madinaguda, Hyderabad-49.,Occ: Tech, IBU GE, Emp ID: 333877, O/o. Tech Mahindra, Hi-Tech City, Hyd
5. Savari Naveen Kumar, S/o. S. Krishna Rao, aged 48 years, R/o. H.No. 13-4-97/11/C, Indra Nagar, Ramanthapur, Hyd-13., Occ: Inspector of Police, Emp Code: 2606755, O/o. DSP/ACB Nizamabad Range. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 14,97,030-00 the same is posted to Date: 29-03-2025 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHAN TH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR) Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate(2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR,HYD-59.
98488 72146
COUNSEL FOR THEDISPUTANT

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT JUDGE-RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
O.S.NO.212 OF 2024

BETWEEN:
Sri.Pudota Jaya Prasad Raju ....Plaintiff
AND
Sri.Panyala Srinath Reddy & Others ...Defendants

To,
1)Sri.Panyala Srinath Reddy,S/o. P.Bhoopathi Reddy, Aged about 40 years, Occ: Employee, R/o. H.No.3-3-86, Bagh Ameer, Kukatpally, Rangareddy District
2).Smt.Garapati Indira, W/o.Sri. Manoj Kumar Baddapuri, Aged about 39 years, Occ: House Wife, R/o.H.NO.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
3)Smt.Mounika Baddapuri, D/o.Sri. Bakkanna Baddapuri, Aged about 34 years, Occ: House Wife, R/o. H.No.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S. Defendant No.1 to 3 are represented by their GPA Holder Sri. Madhu Andem, S/o.Sri.Andem Ram Reddy, Aged about 46 years, Occ: Business, R/o. Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District,
4)Sri.Madhu Andem, S/o.Sri. Andem Ram Reddy. Aged about 46 years, Occ: Business, R/o.Flat No.407.Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
5)Sri.B.Papi Reddy, S/o.B.Venkata Reddy, Aged about65 years, Occ: Business, R/o.H.NO.1-8-21/B/1, Vikas Nagar, New Dilsukhnagar, Hyderabad, Ranga Reddy, Telangana.
6)Sri.P.Rajeev, S/o.Late.Manohar Johnson, Aged about 56 years, Occ: Service, R/o.H.No.12-7-122, New Mettuguda, Secunderabad, Telangana.
7)P.Amul Kumar, S/o.Late. Manohar Johnson, Aged about 60 years, Occ: Service, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
8).P.Anil Kumar, S/o.Late.Manohar Johnson, Aged about 58 years, Occ: Business, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
9). P.Rajeev,, S/o.Late. Manohar Johnson, Aged about 57 years, Oce: Service, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
10).P.Jayanthy Manohar, S/o.Late. Manohar Johnson, Aged about 53yrs, Occ: Service, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
(DEFENDANTS NO.1 TO 10).

Please take notice that the Plaintiff filled the above suit for Declaration of Title and Recovery of Possession i.e. O.S. 212 of 2024 on the file of Hon'ble VI Addl. District Judge, Ranga Reddy District at Kukatpally against above mention Defendant No. 1 to 10 in the above said suit. The said suit stands posted on 27-03-2025 for your appearance. Therefore you should be present in person or through advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the sui will be decided on merits.

//By Order of the Court.
V.SRINIVAS P.SRINIVAS
PREETAM.M, Advocates
Resi: H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

7

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

అనుకృష్ణ హాస్పిటల్ సీజ్

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరిలోని అనుకృష్ణ హాస్పిటల్‌ను సీజ్ చేసి ఎండీకి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యధికారులు నోటీసులు ఇచ్చారు. మంగళవారం డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి, మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభారాణితో పాటు డాక్టర్ వినోద్, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి సీఈఏ హాస్పిటల్‌పై ఫిర్యాదు రావడంతో తనిఖీలు చేపట్టారు. వైద్యులు సరిగా సంతకాలు చేయకపోవడం, తప్పనిసరిగా రిజిస్టర్‌లను నిర్వహించకపోవడం, ఆన్‌లైన్‌లో సమర్పించకపోవడం, ఎంట్రీలు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ కింద నిబంధనలు, సెక్షన్ల ప్రకారం హాస్పిటల్‌ను సీజ్ చేసినట్టు డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి తెలిపారు.

ఉప్పల్ భగాయత్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

- కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్‌రెడ్డి
- 'ఉప్పల్'లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఉప్పల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఉప్పల్ భాగాయత్‌లో మొదలు పెట్టాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఉప్పల్ భగాయత్‌లో జాగా ఉంది కాబట్టి.. దీనిలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి స్థలం, కావాల్సిన నిధుల విషయాన్ని ఇప్పటికే మీ దృష్టికి తీసుకొచ్చినట్టు మంత్రికి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో రూ. 42 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి కార్పొరేటర్ పలు విషయాలను తీసుకెళ్లారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే లేరని.. అయినా సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు ఎలాంటి వివక్ష చూపకుండా.. ఉప్పల్ ప్రజల కోసం అభివృద్ధి పనులకు కావాల్సినన్ని నిధులు ఇస్తున్నారని తెలిపారు. ఉప్పల్, రామంతపూర్ డివిజన్లలో ఒకే రోజు దాదాపు రూ.50 కోట్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 10 ఏండ్లుగా నిధులు లేక ఇబ్బంది పడ్డ ఉప్పల్ నియోజకవర్గ వాసులకు నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా చేపడుతూ సమస్యలను మంత్రిగా శ్రీధర్ బాబు తీరుస్తున్నారన్నారు. ఉప్పల్ సర్కిల్‌లోని మూడు డివిజన్లల్లో ఏండ్ల తబరడి ట్రంక్ లైన్ సమస్య పెండింగ్‌లో ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరి కృషితో రూ.8 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సూపర్ సక్కర్ అనే యంత్రంతో ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ కింద పలు పనులకు రూ.101 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ పనుల శంకుస్థాపనకు సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకురావాలని మంత్రిని కోరారు. ప్రతి విషయంలోనూ సహకరిస్తూ వస్తున్న విప్ పట్నం మహేందర్ రెడ్డికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

హ్యాపీ హోమ్ వెంచర్‌లో క్లబ్ హౌస్ స్థలం కబ్జాకు యత్నాలు



- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో గత 20 ఏండ్ల క్రితం హ్యాపీ హోమ్ పేరుతో 100 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయించారు. కాగా ఆ సమయంలో ప్లాట్ల మధ్యలో సుమారు ఎకరం పైగా గల స్థలాన్ని నేచర్ క్లబ్ పేరుతో క్లబ్ హౌస్ ఏర్పాటు చేశారు. ఈ క్లబ్ వద్ద ఆంపీ థియేటర్ ఏర్పాటు చేసి అప్పట్లో అందంగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా అక్కడ కస్టమర్ల కోసం ఆఫీస్, టీ స్టాల్ తదితర నిర్మాణాలు చేపట్టారు. లే ఔట్ ప్లాన్‌లో నేచర్ క్లబ్‌ను చూపించారు. కాగా ఈ క్లబ్ వద్ద ప్రస్తుతం గత రెండు రోజులుగా ఇక్కడ ఆంపీ థియేట ర్‌ను కొందరు వ్యక్తులు పూడ్చి వేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్లబ్ హౌస్ ఏర్పాటు చేసిన స్థలాన్ని గ్రామపంచాయతీ, హెచ్ఎండీఏకు బదిలీ చేయకుండా వెంచర్ నిర్వాహకుల పేరుతోనే రిజిస్ట్రేషన్ అయి ఉంది. లేఅవుట్ చేసిన సమయంలో ప్లాట్ల క్రయ విక్రయాలు చూసుకున్న బాలకృష్ణారెడ్డి పేరుతో ఉన్న ఈ స్థలం ఇప్పుడు విక్రయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం గ్రామపంచాయతీ అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొనుగోలు శక్తి పెరిగితేనే ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుంది



- మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు

నవతెలంగాణ - చర్లపల్లి

ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్నత స్థాయికి ఎదుగుతుందని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు అన్నారు. దేశంలో ఎకనామి 5 ట్రిలియన్ డాలర్స్ చేరుకోవాలంటే ఎదుర్కోవాల్సిన సవాళ్లు ఏంటి అనే అంశంపై నాచారంలోని సెయింట్ పాయిస్ డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశం5 ట్రిలియం డాలర్లు చేరుకోవాలంటే ప్రజలలో ఇన్వెస్ట్మెంట్ చేయడం పెరగాలన్నారు. ఇప్పటికే విద్యారంగంలో దేశ జీడీపీలో 2.9 శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నామని చెప్పారు. విద్య వైద్యం , నైపుణ్యం, పౌష్టికాహారం, మానవాభివృద్ధి, సామాజిక అభివృద్ధి లాంటి రంగాల్లో పెట్టుబడి పెట్టి ప్రపంచంతో పోటీ పడగల మానవ వనరులను తయారు చేయగలిగినప్పుడే మనం 5 ట్రిలియన్ డాలర్ల ఎకనామిని చేరుకుంటామని చెప్పారు. ప్రపంచంలో వినియోగం చేసే వస్తువుల్లో కేవలం 2.2 శాతం మాత్రమే మనదేశం ఉత్పత్తి చేస్తుందన్నారు. మనం వినియోగించే వస్తువుల్లో సుమారు 18 శాతం చైనా ఉత్పత్తి చేస్తుందన్నారు. భారత్ అభివృద్ధి చెందినన దేశంగా రావాలంటే తలసరి ఆదాయం 14వేల డాలర్లు చేరుకోవాలన్నారు. కానీ మనం రెండున్నర వేల డాలర్ల లోనే ఉన్నామని చెప్పారు. మనం లక్ష్యం చేరుకోవాలంటే ప్రజల ఆరోగ్యం, విద్య స్కిల్ డెవలప్మెంట్, న్యూట్రిషన్, ఎంప్లాయిమెంట్, క్వాలిటీ జాబ్స్ క్రియేట్ చేయగలగాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్, మిషన్ లెర్నింగ్ లాంటివి ఉండాలన్నారు. ఈరోజుల్లో సాధారణ నైపుణ్యాలకు విలువ లేకుండా పోతుందన్నారు. అత్యున్నత నైపుణ్యం కలిగిన హ్యూమన్ రిసోర్స్‌ను క్రియేట్ చేయడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ ఉన్నత స్థాయికి వెళ్లగలుగుతుందన్నారు. ఈ జాతీయ స్థాయి సదస్సులో 100 పేపర్ల వరకు విద్యార్థులు సబ్మిట్ చేశారు. ఈ సదస్సులో సుమారు 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సదస్సులో ఐసీఎస్ఆర్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి జ్యోతిని వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వేళంగినికుమారి, కరస్పాండెంట్ అలఫోన్సా, ప్రొఫెసర్ సుస్మిత, ఎస్ ఎస్ మాలతీ, ప్రొఫెసర్ పార్థసారథి, స్రవంతి, లతా, ఆర్తి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2వ రోజు ఎమ్మార్పీఎస్ దీక్ష

నవతెలంగాణ-కీసర

ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాతనే ఇతర ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ కీసర మండల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం కీసర మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మంచాల మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష రెండోరోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మెన్ గాలిగల్ల సాయిబాబా హాజరై దీక్షలో పాల్గొన్నారు. కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాతనే గ్రూప్ 1,2,3 అలాగే ఇతర ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అహర్నిశలు పాటు పాడుతామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ , గాలిగల్ల సాయిబాబా కీసర మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాంపల్లి గ్రామ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొడుగొల్ల రవి , మీసాల శ్రీశైలం , కొమ్ము లక్ష్మన్, మంచాల రాహుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ యూపీహెచ్‌సీని సందర్శించిన డీఎంఅండ్‌హెచ్ఓ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ డాక్టర్ సి.ఉమాగౌరి మంగళవారం బోడుప్పల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, స్టాక్ రికార్డులు, తదితర అంశాలను పరిశీలించారు. వైద్యాధికారులు, సిబ్బంది, రోగుల సేవలు, టీ-డయాగ్నొస్టిక్ సేవలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

నీటి బిల్లులను తగ్గించాలి



నవతెలంగాణ-నిజాంపేట్

బాచుపల్లి గ్రామ పరిధిలోని సాయి నగర్‌లో నాలుగు సంవత్సరాల తాగునీటి బిల్లులను ఒకేసారి చెల్లించాలంటూ వాటర్ వర్క్స్ అధికారులు బిల్లులు పంపడం దారుణమని బి.జె.పి బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్ రాజు విమర్శించారు. మంగళవారం ఆయన నిజాంపేట వాటర్ వర్క్స్ డీ.జీ.ఎంకు ఈ విషయమై వినతిపత్రం ఇచ్చారు. ఇప్పుడు ఒకేసారి నాలుగు సంవత్సరాల బిల్లులు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడం ఆపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి నాయకులు నారాయణమూర్తి, అశోక్ నాయక్, గోపతి సురేష్, ఉదయ్ కిరణ్, కార్తీక్, పవన్ రెడ్డి మరియు కాలనీవాసులు ఉన్నారు.

ఆలయంలో చోరీ.. నాయకుల నిరసన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

జీడిమెట్ల పరిధిలోని, గాంధీ నగర్‌లోని శ్రీ రామలింగేశ్వర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున, పాద రక్షలతో ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి అలంకరించిన ఆభరణాలను దోచుకెళ్ళారు. సంఘటన స్థలానికి చేరుకున్న పలు హిందూ సం ఘాల నాయకులను, సోమవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హిందూ సంఘాల నాయకుల అరెస్టును బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ జీడిమెట్ల పరిధిలోని శివాలయంలో స్వామి వారి ఆభరణా లను చోరి జరగడం దారుణమన్నారు. ఆలయంలోకి చెప్పులతో ప్రవేశించడం హిందూ మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు, దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులు, హిందు సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే హిందూ నాయకులను విడుదల చేసి దుండగులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదు: బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్..



గాంధీనగర్‌లో ఉన్న శివాలయంలో, శివ లింగాన్ని చెప్పు కాళ్లతో తొక్కి హిందు మనోభావాలను విశ్వాసాన్ని దెబ్బ తిసిన, దుర్మార్గులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, ఉదయం 6 గంటలకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్‌ను ఆయన నివాసం దగ్గర అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ శివాలయం మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానమని తెలిపారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ నాయకులు మహేందర్, పున్నా రెడ్డి, సంతోష్, శివ, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

నిరసనకారులను అరెస్ట్ చేసిన పోలీసులు



కుత్బుల్లాపూర్ :సోమవారం గాంధీనగర్‌లోని శివాలయంలో ఆభరణాల దొంగతనం , శివుడు విగ్రహాన్ని చెప్పుతో తొక్కిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తున్న ఆకుల సతీష్‌ను పోలీసులు అరెస్టు చేసి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలని శాంతియుగా నిరసన తెలుపుతున్న తమను అరెస్టు చేయడం ప్రభుత్వం చేతగాని చర్య ని ఆయన మండిపడ్డారు. అరెస్ట్ అయిన వారిలో నల్ల జయశంకర్ గౌడ్ , బజరంగ్దళ్ కార్యకర్తలు ఉన్నారు.

మోసపోయిన విద్యార్థులకు అండగా వడ్డేపల్లి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎవియేషన్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న, ఓ ప్రయివేటు కోచింగ్ సెంటర్‌ను నమ్మి మోసపోయిన, కొందరు గ్రామీణ ప్రాంత విద్యార్థులు, గత నెల 22'వ తేదిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆశ్రయించారు. విద్యార్థుల దగ్గర నుంచి వివరాలు తెలుసుకుని, సదరు ప్రయివేటు కోచింగ్ సెంటర్ యజమానిని రప్పించి, డబ్బులు తీసుకొని అవకాశాలు కల్పించక పోగా వారిని మోసం చేసినందుకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పి వారి దగ్గర నుంచి తీసుకున్నటు వంటి డబ్బులను తిరిగి ఇచ్చేయాలని తెలియజేశారు. సదరు యజమాని 50 శాతం డబ్బులు తిరిగి ఇవ్వడానికి అంగీకరించి, మంగళవారం విద్యార్థులకు చెల్లించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులందరూ చదువుకుని, మంచి ఉద్యోగంలో స్థిర పడదామని, ఎంతో ఆశతో అప్పు చేసు కొని మరి ఫీజులు కట్టారు. కానీ తెలియని ప్రాంతంలో మోసపోయామని గ్రహించి బాధపడుతున్న సమయంలో, సమస్యపై స్పందించి మాకు న్యాయం చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టించి వారి తిరుగు ప్రయాణానికి సహకరించారు.

బస్తీ వాసుల నీటి కొరత తీర్చాలి

- బస్తీ వాసుల నీటి సమస్యను గాలి కొదిలిన అధికారులు
- గేటెడ్ కమ్యూనిటీకి మాత్రం ట్యాంకర్లతో విక్రయం
- బస్తీ వాసుల నీటి సమస్య తీరే వరకు జల మండలి ట్యాంక్ కార్యాలయానికి తాళం
- కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట డివిజన్, జనతానగర్‌లో ఉన్న హెచ్ఎంబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి, వాటర్ ట్యాంక్ నుంచి, నీటిని ట్యాంకర్ల ద్వారా నీటిని విక్రయిస్తూ, బస్తీ వాసులకు నీటి కొరత సృష్టిస్తున్నారని స్థానిక మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట్ బస్తీ వాసుల నీటి కొరత తీరెంత వరకు, నీటి అమ్మకం జరుగొద్దంటూ, వాటర్ ట్యాంకు కార్యాలయం గేటుకు తాళం వేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం పూర్తిగా ప్రారంభం కానే లేదు. అప్పుడే బస్తీలలో నీటి కొరత ఏర్పడుతుంద న్నారు. బస్తీ వాసుల నీటి సమస్యలు తీర్చేందుకు ఎలాంటి పరిష్కారం ఆలోచించకుండా, జలమండలి అధికారులు ఉన్న నీటిని గెటెడ్ కమ్యూనిటీలకు అమ్ముకుంటున్నారని వాపోయారు. ప్రజలందరూ సమానమని చెప్పుకునే మీరు, బస్తీ వాసులకు నీటి సమస్య ఎందుకు వస్తుందని వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రకాష్‌ని నిలదీశారు. రెండు మూడు రోజుల నుండే నీటి సమస్య అని చెప్తున్న అధికారులు, మరి నెలల కొద్ది ఉన్నటువంటి సమస్యపై ప్రశ్నిస్తే వారి వద్ద సమాధానం లేదన్నారు. అధికారులు తన కేసులు పెట్టుకున్న సరే, నా డివిజన్ ప్రజల కోసం ఎన్ని కేసులైనా నా పైన వేసుకుంటాను. కానీ డివిజన్ ప్రజల్ని ఏ రకంగా ఇబ్బంది పెట్టిన అధికారులను ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు జానకి, డివిజన్ ఉపాధ్యక్షులు అబ్బాస్, రాజేశ్వరి, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీమతి నేహా, సైక్లిస్ట్, హిటాచీ డిజిటల్‌లో గ్లోబల్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ లీడర్ హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళలా దినోత్సవ సందర్భంగా డ్యాన్స్‌తో పాటు ఆటలలో పాల్గొనే మహిళల పట్ల సంతోషంగా సైక్లింగ్ యోగా గురించి అందరికీ వివరించారు. అనంతరం కళాశాల చైర్మెన్ ఎం.లక్ష్మణ్ రెడ్డి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలందరూ అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొనియాడారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్, ఈ విశిష్టమైన రోజున ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలందరూ ఉత్సవాల్లో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, స్వయం ప్రేరణతో సమాజంలో అభివృద్ధి చెందాలని సూచించారు. ఆటలు,పాటలతో, పజిల్స్, సరదా కార్యకలాపాలు, నృత్య ప్రదర్శనలతో ఎంతో ఆసక్తిగా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వివిధ ఆటల పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో మహిళా టీచింగ్, నాన్ టీచింగ్, హౌస్ కీపింగ్ సిబ్బంది బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మహిళా సిబ్బంది యాజమాన్యం ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలిపారు.

మహిళలపై హింసను నిలువరిద్దాం..



నవతెలంగాణ-బాలానగర్

మహిళలపై హింసను నిలువరిద్దాం.. వారిని ఎదగనిద్దాం.. ప్రోత్సహిద్దాం.. హక్కులను కాపాడుదాం.. రక్షణగా నిలబడుదాం.. టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మెన్ డా. సత్యం శ్రీరంగం – కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం అన్నారు. శ్రీరంగం ఫౌండేషన్ చైర్మెన్ డా. సత్యం శ్రీరంగం, కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం ఖైత్లాపూర్‌లోని చీర్స్ ఫౌండేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుందన్నారు. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ.. బహుకృత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ జిల్లా ఉపాధక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ల అధ్యక్షురాళ్ల మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

సీఎన్ రెడ్డిని కలిసిన వాటర్ వర్క్స్ అధికారులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజక వర్గం రహమత్ నగర్ డివిజన్‌లో వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని కార్పొరేట్ సీఎన్ రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యు ఎస్ అండ్ ఎస్‌బీ అధికారులతో సమావేశమయ్యారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు సమ్మర్‌లో డివిజన్ ప్రజలకు తాగునీటి సమస్యలు, సివరేజి సమస్యలు రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు రాజేందర్, సూర్యప్రకాష్, జయ ప్రకాష్, ప్రేమ్ కుమార్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఫలితాలను తక్షణమే వాయిదా వేయాలి

- **ఓయూలో మాదిగ విద్యార్థుల నిరసన దీక్ష**

నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ ఫలితాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వాయిదా వేయాలని మాదిగ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ.. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట రిలే నిరాహార దీక్షను ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ విద్యార్థులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాదిగ జాతి నోటికాడి ముద్దను దూరం చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్ అని, అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలకు, మాలల వత్తిల్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మిగతా అన్ని ఉద్యోగ ఫలితాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ లేకుండా ఉద్యోగ భర్తీ చేయడం వల్ల డీఎస్సీ ఫలితాలలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. నేడు గ్రూప్స్ మిగతా ఉద్యోగాలలో కూడా వర్గీకరణ లేని ఫలితాలతో అన్యాయం జరుగుతుందని, ఉద్యోగాలు భర్తీ పూర్తయ్యాక వర్గీకరణ జరిగిన మాదిగ జాతికి అందే ఫలితం శూన్యం అవుతుందన్నారు. తక్షణమే ఉద్యోగ భర్తీ ఫలితాలను నిలుపుదల చేసి వర్గీకరణ చట్టం చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ నిరసన కార్యక్రమాలు



కొనసాగుతున్నాయని వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు మా నిరసనను ఆపేది లేదని హెచ్చరించారు. మాదిగలకు ద్రోహం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. శాంతియుతంగా చేపట్టిన దీక్షకు పోలీసులు టెంటు వేయనీయలేదు అయినా మా ఆవేదనని వ్యక్తం చేయడానికి మండుటెండను కూడా లెక్కచేయకుండా దీక్షను కొనసాగిస్తున్నాము అని అన్నారు. నిరసన దీక్షకు ప్రముఖ కవి వేముల ఎల్లయ్య హాజరయ్యి ఎంఎస్ఎఫ్ నాయకులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. దీక్షలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ దీక్షకు సంఘీభావంగా విద్యార్థి సంఘాల నాయకులు పీడీఎస్‌యూ(జార్జిరెడ్డి) ఎస్.నాగేశ్వరావు, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి జీడి అనిల్, డీబీఎస్‌ఏ రాష్ట్ర కన్వీనర్ జంగిలీ దర్శన్, డీబీఎస్‌ఏ స్టేట్ స్పోక్ పర్సన్ కాసర్ల మదు, పీడీఎస్‌యూ (జార్జిరెడ్డి) నాయకులు సుమంత్, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి చెడిపల్లి రఘు మాదిగ, రాష్ట్ర నాయకులు ఏడేళ్లి అజయ్ మాదిగ, దావు ఆదిత్య మాదిగ, మంద అనిల్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, మాదిగ విద్యార్థులు దీక్షలో పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- **కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్**

నవతెలంగాణ-బేగంపేట్

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని సాంప్రదాయ వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని రాంగోపాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పాన్ బజార్‌లో గల వార్డ్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం నమోదు కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వర్ణకారులు, క్షురకులు, ధర్జీలు తదితర 18 కుల వృత్తుల వారు ఈ పథకంలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్ మాట్లాడుతూ.. 2023 సెప్టెంబర్ 17 ప్రధాని నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రారంభించారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ పథకం 2028 వరకు అమలులో ఉంటుందన్నారు. ఆయా కుల వృత్తుల వారికి వారి వారి నైపుణ్యాలను మెరుచుకు మెరుగుపరచుకోవడానికి అందుగా 15 రోజులపాటు శిక్షణ ఇస్తారని, శిక్షణ జరిగినన్ని రోజులు రోజుకు రూ.500 స్టైఫండ్‌గా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వారు తమ కులవృత్తులను అభివృద్ధి చేసుకునేందుకు లోన్‌లను కూడా ఇప్పించడం జరుగుతుందని వివరించారు.

పరస్పరం ఒప్పందాలతో మెరుగైన విద్యావకాశాలు సాధ్యం

- **సీఫీయా అధ్యక్షుడు శేఖర్ భూపతి**

నవతెలంగాణ-బంజారాహిల్స్

పరస్పరం ఒప్పందాలతో మెరుగైన విద్యావకాశాలు సాధ్యమని సిఫియా అధ్యక్షుడు శేఖర్ భూపతి అన్నారు. విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అక్కడి యూనివర్సిటీల్లోని విద్య, ఉపాధితో పాటు పలు రకాల సమాచారం కోసం ఏఐఆర్‌సీ (అసోసియేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎన్‌రోల్‌మెంట్ మేనేజ్‌మెంట్) సంస్థతో సిఫియా(కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్) ఒప్పందం దోహదం చేస్తుందని తెలిపారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని తాజ్‌దక్కన్ హోటల్‌లో ప్రపంచ వ్యాప్తంగా 450 సంస్థలతో అనుబంధం కలిగిన అమెరికాకు చెందిన ఏఐఆర్‌సీ సంస్థతో కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్ సంస్థ ఒప్పందాన్ని కుదర్చుకుంది. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులకు అమెరికా, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా దేశాల్లోని యూనివర్సిటీల్లో విద్యార్థుల ఏం కోరుకుంటున్నారో, ఎటువంటి కోర్సులు అవసరం అవుతున్నాయో అక్కడి యూనివర్సిటీ ప్రతినిధులు, ప్రభుత్వాలతో చర్చించేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. చాలా మంది సోషల్ మీడియాలో కొన్ని కనీస సమాచారం లేని న్యూస్ ఛానెల్స్ చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు అపోహ చెందుతున్నారని వారందరి ప్రశ్నలకు సమాధానంగా ఈ వేదిక పని చేస్తుందని ఏఐఆర్‌సీ



ఈడీ డాక్టర్ క్లే హార్మన్ తెలిపారు. అమెరికాలో ఇప్పుడు యూనివర్సిటీల్లో విద్యార్థులకు ఉన్న రూల్స్ కొత్తవేవి కాదని అవి గతంలో కూడా ఉన్నవేనని కానీ కొంత మంది అవేవే ట్రంప్ వచ్చిన తర్వాత పెట్టినట్టు ప్రచారం చేస్తున్నారని అది కరెక్టు కాదని వారు అన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు విదేశాల్లో చదువుకునే విద్యార్థులు సంఖ్య అంతకంతకు పెరుగుతున్నదని అందులోనూ హైదరాబాద్ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతున్నదని అన్నారు. వీసా పొందడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి సరైన అవగాహన కల్పించి వీసా పొందేలా చేయడంలో ఆయా ఏజెన్సీలు కృషి చేయాలని వారికి పూర్తి అవగాహన ఉంటే వీసా పొందడం పెద్ద కష్టమేమి కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్‌సీ అధ్యక్షుడు డాక్టర్ రాబర్ట్ సమ్మర్స్ సిఫియా ఉపాధ్యక్షుడు సూర్య గణేష్ వాల్మీకి, సెక్రెటరీ నవీన్ యాతప్పు, జాయింట్ సెక్రెటరీ, గ్లోబల్ ట్రీ వ్యవస్థాపకులు శుభకర్ ఆలపాటి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్‌లో మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బలం రాయిలీ ప్యాలెస్‌లో నిర్వహించిన వేడుకలకు నియోజకవర్గానికి చెందిన వేలాదిమంది మహిళలు పాల్గొన్నారు. సందర్భంగా మహిళలకు అనేక పోటీలు నిర్వహించారు. బతుకమ్మ ఆటలు ఆడించారు విజేతలకు భారీ బహుమతులు అందజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలో సేవలందిస్తున్న అంగన్ వాడి, ఆశా వర్కర్‌లను నియోజకవర్గంలోని మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెలే మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సోదరీ మణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేవలం మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతినిత్యం మహిళలను గౌరవించుకుంటేనే సమాజం ముందుంటుందని అన్నారు. మహిళ బాగుంటేనే కుటుంబం గానీ, రాష్ట్రం గానీ, దేశం గానీ సుభిక్షంగా ఉంటుంది అని చెప్పారు. మహిళా సాధికారితే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. మహిళల చేతనే అదే ఆర్టీసీ సంస్థకు బస్సులను అద్దెకు ఇచ్చే స్థాయికి తీసుకువచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ప్రతి మహిళ విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అగ్రభాగాన ఉంటేనే ఆర్థికంగా ఆ కుటుంబాలు ఉంటాయి అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంక్షేమ పథకాన మహిళల పేరు మీదనే ప్రారంభించేలా చేస్తుందని వివరించారు.

రానున్న యుగం మహిళలదే..



- **అన్ని రంగాలలో మహిళలు రాణించాలి**
- **మేకలకీర్తి హర్ష కిరణ్, అనిత**

నవతెలంగాణ-ఓయూ

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండీ డివిజన్ మధురా నగర్ బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను కాంటెస్టింగ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఎంతో వైభోగంగా అట పాటలతో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర పార్టీ నాయకురాలు లక్ష్మీ పద్మజ హాజరై వివిధ ఆటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. జీహెచ్ఎంసీ పరిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా అనిత, మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ.. రానున్న యుగం మహిళలదే అని, మహిళలు లేనిదే ఈ లోకం లేదని, ఈ సృష్టికి మూల ఆది దేవతలయిన మహిళా మాతృ మూర్తులే అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనేదే ఈనాటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉద్దేశమని పరిపాలనాపరంగా సామాజికపరంగా ఉద్యోగపరంగా మగవారికి దీటుగా మహిళలు రాణిస్తున్నారని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మహిళలు అగ్రగామిగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనూష, నాగ మల్లీశ్వరి, సరోజ మంజుల, కళావతి, భానుమతి, సత్యవతి, నాగరాణి, సుధా శ్యామల, శ్రీదేవి, ప్రేమలత, నాగలక్ష్మి, భాగ్యమ్మ, నిర్మల, విజయలక్ష్మి, పి. సత్యవతి సౌజన్య, లత, మౌనిక మేరీ, స్రవంతి, శ్రావణి, జోష్నా పాల్గొన్నారు.

10
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

15న జిజ్ఞాస పేరిట నాట్య శాస్త్ర పరిశోధనా వ్యాసాల కార్యశాల



నవతెలంగాణ-కల్చరల్

భారతీయ శాస్త్రీయ నృత్య రీతులలో విశిష్టత ను వివరించేందుకు, పరిశోధన అంశాలు ఎంపిక ,విధానం తదితర విషయాలపై "జిజ్ఞాస" పేరిట వ్యాస రచనలకు సంబంధించిన కార్య శాలను ఈ నెల 15న నిర్వహిస్తున్నట్లు నవ్య నాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్, సమన్వయకర్తలు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి పత్రికా విలేకరులకు సమితి కార్యాలయంలో తెలిపారు. సామాజిక మాధ్యమం ద్వారా జరిగే ఈ కార్యశాలలో నాట్య ప్రక్రియల పై ప్రామాణికతగా పరిశోధనా విధానం లో వ్యాస రచనా విధానం పై అమెరికా లోని ఆర్యా విశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్. వేలూరి సుమిత్ర సూచనలు చేస్తారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రిక ను చిక్కడపల్లి లోని నవ్య నాటక సమితి కార్యాలయం లో రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ ఉప సంచాలకులు జి.వసుంధర సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యంగా పని చేయండి

- టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ (సైఫాబాద్, మెహదీపట్నం, అజామాబాద్ డివిజన్ల) పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని సర్కిల్ పరిధిలోని అధికారులను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజిం గ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఆదేశించారు. వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సెంట్రల్ సర్కిల్ పరిధిలో చేపట్టిన పనులను సంస్థ సీఎండీ సమీక్షించారు. గతంలో హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలో పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టు చర్యలు చేపట్టకపోడం వల్ల గతేడాది వేసవి కాలంలో కొన్ని ప్రాంతాల్లో ఓవర్ లోడింగ్ సమస్యలు ఏర్పడ్డాయి. గతానుభవాలను దష్టిలో పెట్టుకుని సెంట్రల్ సర్కిల్ పరిధిలో వేసవి కార్యాచరణలో భాగంగా 35 11 కేవీ ఫీడర్లను, 33 /11 కేవీ సబ్ స్టేషనల్లో 7 పీటీఆర్ఎస్, 149 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఈ సమీక్షా సమావేశమనంతరం, గోల్కొండ 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు



12.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్లను, డైమండ్ హిల్స్ 11 కేవీ ఫీడర్, సయ్యద్ అక్తర్ ఫీడర్‌లను ప్రారంభించారు. ఈ అదనపు ఏర్పాట్ల వల్ల సూర్యనగర్, డైమండ్ హిల్స్, ఉస్మానియా యూనివర్సిటీ కాలనీ, ఎండీ లైన్స్, 7 టూంబ్స్, ఏఏ కాలనీ, గుల్షన్ కాలనీ, అక్బర్ పుర, ఫ్రైడ్ ఇండియా, ఆదిత్య కాలనీ, కొహె – సర్ కాలనీల పరిధిలోని 35 వేల సర్వీస్ కనెక్షన్ల సరఫరా మెరుగవుతుంది. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్.నర్సింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ చక్రపాణి, సూపరింటెండింగ్ ఇంజినీర్లు వెంకన్న, కరుణాకర్ బాబు, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రతిభావంత కవి రాము

- జస్టిస్ చంద్ర కుమార్

నవతెలంగాణ-కల్చరల్

ఉభయ తెలుగు రాష్ట్రాలలో రాము రాసిన పాటల సంఖ్య తో పోల్చితే వేరెవరూ రాయలేదని రాష్ట్ర హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ అన్నారు. రాము లలిత గీతాలలో ప్రేమ తో పాటు సామాజిక చింతన ఉంటుందని అయన ప్రతిభావంత కవి అను కొనియాడారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై రసమయి సంస్థ నిర్వహణ లో విఖ్యాత కవి డాక్టర్ ఎం కే రాము జన్మ దిన వేడుక లలిత గీతానికి పట్టాభిషేకం పేరిట జరిగింది. లిటిల్ మ్యూజిషియన్స్ అకాడెమీ రామా చారి శిష్య బృందం సురేఖ ,శశి కళ తదితరులు రాము రచించిన గీతాలు మధురం గా గానం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ చంద్ర కుమార్.. రామును అభినందిస్తూ మాట్లాడారు. కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణు గోపాలాచారి మాట్లాడుతూ రాము సినీ గీతాలు నృత్య నాటికలు రాసి



ప్రజల హృదయలను కదిలించారన్నారు. అధ్యక్షత వహించిన ఆదాయ పన్నుల శాఖ పూర్వ పూర్వ కమిషనర్ నరసింహప్ప మాట్లాడుతూ నాడు నందమూరి తారక రామ రావు ప్రసంగాలు రాముపై ప్రభావం చూపాయి అని వివ రించారు. వేదిక పై నేటి నిజం సంపాదకుడు బైశ దేవదాసు సంగీత స్వర కర్త పీ వి సాయి బాబా పాల్గొని రాము ను అభినందించారు.

23న ప్రఖ్యాత నటుడు డబ్బింగ్ మాస్ట్రో సాయి కుమార్‌కు కొమరం భీం జాతీయ అవార్డు

నవతెలంగాణ-కల్చరల్

నటునిగా 50 ఏండ్లు పూర్తి చేసుకున్న డబ్బింగ్ మాస్ట్రో సాయి కుమార్‌కు 2024 సంవత్సరానికి ప్రతిష్టాత్మక కోమరం భీం జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్టు భారత్ కల్చరల్ అకాడమీ నిర్వాహకుడు నాగబాల సురేష్ కుమార్ అవార్డ్స్ ఎంపిక కమిటీ చైర్మెన్ రాష్ట్ర ఎన్నికల పూర్వ అధికారి సి పార్థ సారధి, కన్వీనర్ కొమరం సొనే రావు,సిదాం అర్జు మాస్టర్ ఒక ప్రకటన లో తెలిపారు. మార్చి 23న సాయి కుమార్ కు పురస్కారం కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ కేంద్రం లో ప్రమీల గార్డెన్స్ లో బహుకరిస్తామని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు కోవా లక్ష్మి, బీజేపీ నాయకుడు అరిగేల నాగేశ్వర రావు తదితరులు అతిథులుగా పాల్గొంటారు. పురస్కారం గా 51 వెయ్యి నగదు జ్ఞాపిక బహుకరిస్తామని తెలిపారు. గత పన్నెండు సంవత్సరాలు గా భారత్ ఆర్ట్స్ అకాడమీ ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసీ సాంస్కృతిక పరిషత్ సంయుక్తం గా కొమరం భీం అవార్డ్ అందజేస్తున్నామని గతం లో దర్శకుడు అల్లాణి శ్రీధర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ జాన పద కళా కారుడు గూడ అంజయ్య తదితరులు ఈ అవార్డ్ అందుకున్నారని వారు వివ రించారు

అపోలో హాస్పిటల్స్ ఆస్పైర్-2025



నవతెలంగాణ-సిటీబ్యూరో

విజయవంతంగా ఆస్పైర్ (అపోలో సింపోజియం ఆన్ పల్మనరీ ఇంటర్వెన్షన్స్ అండ్ రెస్పిరేటరీ ఎక్సలెన్స్)–2025ను అపోలో హాస్పిటల్స్ నిర్వహించింది. నగరంలోని హైటెక్ సిటీలో ఉన్న హెూటల్ అవాసా హెూటల్లో ఈ కార్యక్రమం జరిగింది. డాక్టర్ సౌమ్య పరిమి, డాక్టర్ విజయ్ కుమార్ చెన్నంశెట్టి, డాక్టర్ సాయి ప్రవీణ్ హరనాథ్, డాక్టర్ శ్రీకర్ దరిశెట్టి, డాక్టర్ బట్టు చైతన్య డాక్టర్ చంద్రకాంత్ తార్కే, డాక్టర్ ప్రద్యుత్ వాఘ్రేలతో కూడిన నిర్వాహక బృందం ఈ సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏఐ–ఆధారిత రోగ నిర్ధారణ, కణజాల సేకరణ కోసం క్రయోబయోప్సీ, పల్మనరీ రీహాబిలిటేషన్, ఊపిరితిత్తుల మార్పిడి, ఐఎల్‌డీ రోగులకు రిమోట్ పర్యవేక్షణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ వి.తేజస్వి రావు మాట్లాడుతూ "ఏఐ –ఆధారిత ఇమేజింగ్, బయోమార్కర్–ఆధారిత డయాగ్నస్టిక్స్ ఐఎల్‌డీ నిర్ధారణను మారుస్తున్నాయి, ముందుగా సమస్యను గుర్తించటం, మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణలను సాధ్యం చేస్తున్నాయి. అపోలో వద్ద, రోగి ఫలితాలను మెరుగుపరచడానికి, దేశం అంతటా ప్రత్యేకమైన ఐఎల్‌డీ సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి మేం సాంకేతికతను ఉపయోగించుకో వడానికి కట్టుబడి ఉన్నాం. ఐఎల్‌డీ ఖచ్చిత మైన నిర్ధారణకు క్లినికల్ అసెస్మెంట్, సహాయక రేడియోలాజికల్ పరిశోధ న లు, కణజాల సేకరణ కోసం క్రయోబయోప్సీ వంటి అధునా తన బ్రోంకోస్కోపిక్ పద్ధతుల ఏకీకరణ అవసరం. నిర్దిష్ట ఐఎల్ డీ లక్షణాలను గుర్తించడంలో, తగిన చికిత్స ప్రణాళిక లను రూపొందించడంలో ఈ సాధనాలు కీలకం" అని అన్నారు.

పాలిహలైట్ కాంప్లెక్స్, బెలెనస్, వెర్వాక్టర్‌ల ప్రకటన



నవతెలంగాణ-సిటీబ్యూరో

వ్యవసాయ ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉన్న పిక్సెలి న్ సైన్సెస్, "పంటల దిగుబడిని పెంచడానికి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, తెగుళ్ళ నిరోధకతను పెంపొందించడానికి" రూపొందించిన సంచలనాత్మక పరిష్కారమైన పాలిహలైట్ కాంప్లెక్స్, బెలెనస్, వెర్వాక్టర్‌లను హెచ్ఐసీసీలో జరిగిన వ్యవసాయ సదస్సులో పాల్గొన్న తుమ్మల యుగంధర్‌తో సగర్వంగా ప్రకటించారు. వాటితో పాటు డ్రోన్, ఏఐ సహాయంతో కూడా వ్యవసాయం చేసే పద్ధతులను వివరించారు. ఏండ్ల పరిశోధన తర్వాత అభివృద్ధి చేయబడిన, ఉత్పత్తులు సహజ పదార్థాలు, స్థిరమైన పోషకాల పంపిణీ, నీటి సంరక్షణ, వ్యాధి నిరోధకతను ఏకీకతం చేస్తాయి. ఎరువుల వాడకాన్ని తగ్గించడం, డ్రోన్లు, ఏఐ ఆప్‌లో ద్వారా తకువ సమయంలో రైతులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పిచికారీ చేయడం ద్వారా రైతులు ఇప్పుడు పంట దిగుబడిని 20 నుంచి 50 శాతం పెంచుకోవచ్చు అని తుమ్మల యుగంధర్ ఈ సదస్సులో తెలిపారు. కంపెనీ మేనేజ్‌మెంట్ బసంత్ నాదెళ్ల, ప్రదీప్ యల్లంకి, మురళీ నాదెండ్ల, హరి నాదెండ్ల, రాంబాబు, సతీష్ నలజాల మాట్లాడుతూ మా కంపెనీ ఉత్పత్తులు ఆధునిక వ్యవసాయ సవాళ్లను ఎదుర్కోవడానికి పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారంతో రైతులకు శక్తిని ఇస్తాయని చెప్పారు.

పిక్సెల్ సైన్స్ ఉత్పత్తుల ముఖ్య లక్షణాలు :

1.వెర్వాక్టర్ : ఇది మొక్కల పెరుగుదల, అభివద్ధిని మెరుగుపరచడానికి రూపొందించిన ఆధునిక గ్రాన్యులేటెడ్ ఖనిజ ఎరువులు. ఇది పొటాషియం, సల్ఫర్, కాల్షియం, మెగ్నీషియం, సోడియం వంటి అవసరమైన పోషకాలను అందిస్తుంది.

2.బెలెనస్ : కిరణజన్య సంయోగక్రియ, కొవ్వులు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్ల సంశ్లేషణను సక్రియం చేస్తుంది.

3.పాలీహలైట్ కాంప్లెక్స్ : మొక్కల్లో ఉష్ణ నిరోధకతకు మద్దతు ఇస్తుంది. విటమిన్లు (ప్రొవిటమిన్ ఏ, బీ1, సీ) చక్కెరలు చేరడం మెరుగుపరచండి.

మహిళల జీవన చిత్రం వనితాంతరంగం

శాసన మండలి సభ్యురాలు కవిత

నవతెలంగాణ-కల్చరల్

స్త్రీ లకు మనోభావాలు ఆలోచనలు ఉంటాయి వారి ఆలోచనలో కుటుంబ సామాజిక శ్రేయస్సు తో కూడి ఉంటాయనీ శాసన మండలి సభ్యురాలు కె కవిత అన్నారు. తెలంగాణ భవన్ లో బైరి ఇందిర రచించిన వనితాంతరంగం గజల్ సీడీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కవిత సీడీ ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ లో తొలి తెలుగు గజల్ రచయిత్రి ఇందిర బైరీ అన్నారు. ప్రతి గజల్ గుండెలకి హత్తుకునే విధంగా వుందని భావయుక్తంగా ఆలపించిన హిమజ స్వరం లో శ్రవ్యత వుందని ప్రశంసించారు. స్వర వల్లరి తెలుగు గజల్ అకాడమీ సంస్థ నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి హిమజా రామం స్వాగతం పలుకుతూ తన మాతృ మూర్తి ఇన ఇందిర గజల్స్ ను తాను ఆలపించడం విశేషం కాగా కల్వకుంట్ల కవిత సి డి నీ ఆవిష్కరించడం



అదృష్టం అన్నారు తన గజల్ ప్రయాణానికి ఆమె స్ఫూర్తి అన్నారు కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పార్లమెంట్ పూర్వ సభ్యులు మాలోతు కవిత పాల్గొన్నారు

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మంగళవారం సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

